ప్రజాశక్తి | స్నేహ
ఆదివారం అనుబంధం
జనవరి 01, 2017

ENTERED

# కొత్త పలుకులు

కొత్త సంవత్సరంలో కొత్త సినిమాలతో బిజీగా ఉన్న తారలు కొందరైతే వెరయిటీ పాత్రల్లో నటించాలనుకునే వారు మరికొందరు. పాత చిత్రాల అనుభవాలతో కొత్త సవాళ్లను స్వీకరించడానికి సిద్ధమయ్యే వారు మరి కొందరు. ఇలా బాలీవుడ్ తారల్లో కొత్త సంవత్సరంలో ఏం చేయాలనుకునే దానిపై ఇప్పటికే కొందరు ఓ నిర్ణయానికొచ్చేశారు. ట్వీట్‌ల రూపంలో వ్యక్తపరిచిన ఆ న్యూ ఇయర్ రిజల్యూషన్స్‌కి అభిమానుల స్పందనా ఎక్కువగానే ఉంది. 'బాజీరావ్ మస్తానీ' విజయం తర్వాత 2016లో దీపిక ఒక్క సినిమాలోనూ కనిపించలేదు. ఈ విషయాన్ని సూటిగా చెప్పకపోయినా ఈ ఏడాది మాత్రం ఎలాంటి అవకాశాల్ని వదులుకోనంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది దీపిక. షాహిద్ కపూర్‌కి మంచి హిట్‌నిచ్చిన 'ఉడతా పంజాబ్' తర్వాత 'పద్మావతి'లో నటించడానికి కాస్త ఎక్కువ గ్యాప్‌నిచ్చినా 2017లో విడుదలవనున్న ఆ చిత్రం తర్వాత మంచి అవకాశాలకోసం ఎదురుచూస్తానంటున్నాడు షాహిద్. రాచరిక పాత్రలతో పాటు వింత వస్త్ర ధారణ రన్‌వీర్‌కి మరింతగా పేరు తెచ్చిపెట్టిందనే చెప్పాలి. ఇక కొత్త సంవత్సరంలోనూ అదే ట్రెండ్‌ని ఫాలో అవనున్నాడు రన్‌వీర్ సింగ్. హృదయ విదారక పాత్రలే కాదు వయసుపైబడిన పాత్రలతో మంచి మార్కులు తెచ్చుకున్న రన్‌బీర్ కపూర్ కొత్త సంవత్సరంలో మాత్రం ఆ తరహా పాత్రకి కాస్త దూరమవ్వానుకుంటున్నాడట. బాలీవుడ్‌లో స్క్రిప్ట్‌ల విషయంలో ఎక్కువ జాగ్రత్త తీసుకునే తారల్లో పరిణీతి చోప్రా, సోనమ్ కపూర్‌ల పేర్లు ఎక్కువగా వినిసిస్తాయి. ఈ సంవత్సరం స్క్రిప్ట్ కారణంగా సినిమాలకి ఎక్కువ కాలం గ్యాప్ తీసుకునే అలవాటుని తగ్గించుకోవాలనుకుంటున్నారట ఈ ఇద్దరూ. క్రిష్-3 తర్వాత వచ్చిన 'బ్యాంగ్ బ్యాంగ్', 'హెబ్రో, మొహంజదారో' మూడూ హ్రితిక్‌కి సక్సెస్‌ని అందించలేకపోయాయి. విభిన్న కథాంశంతో రూపుదిద్దుకుంటున్న కాబిల్‌లో నటిస్తున్న హ్రితిక్ 2017లో విభిన్న కథాంశాల వైపే దృష్టి పెట్టనున్నాడు. ఉడ్‌తాపంజాబ్ ద్వారా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకున్న ఆలియా ఇక ముందు ఆ తరహా చిత్రాల్లో వచ్చే ఏ అవకాశాన్నీ వదులుకోనంటోంది.

రన్‌బీర్ సింగ్

ఆలియా బట్

సోనమ్ కపూర్

రన్‌బీర్

KSR02B152
ENTERED

మద్యపాన నిషేధంపై గతంలో మహిళలు పోరాడితే కొన్ని చట్టాలొచ్చాయి. ఏదో కంట తుడుపుగా తెచ్చినా నేడు వేల కాంతుల వెలుగు మేడల్లో ఈ వ్యాపారం హైవేలపైనే తిష్ఠేసుకుంది. రోడ్డు ప్రమాదాల రూపంలో ఎంతో మంది ప్రాణాల్ని బలితీసుకుంటోంది. ఈ వ్యసనాన్ని కట్టడి చేయాల్సిన ప్రభుత్వాలు మద్యం దుకాణాలకి పరోక్షంగా మద్దతునిస్తున్నా ఒక వ్యక్తి దానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. బార్ల వద్దే గస్తీ కాస్తూ ఆ వివరాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాడు. నిర్వాహకుల నుండి ఎన్నోసార్లు బెదిరింపుల్ని, దాడుల్ని ఎదుర్కోవాల్సి వచ్చినా వెనుదిరగలేదు. ప్రమాదాలని అడ్డుకునేందుకు హైవేలపై బార్ షాపులని నిలిపివేయాలంటూ వేసిన తన పిటిషన్‌కి ఇటీవలే సుప్రీం కోర్టు ఆమోదం లభించింది.



# హైవే మత్తు వదిలించాడు

మద్యపానం ఆరోగ్యానికి హానికరం... తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం... అని ప్రభుత్వం ప్రజలకి సందేశాలు ఇస్తున్నా రోడ్డు ప్రమాదాలకి ప్రభుత్వాలే పరోక్షంగా కారణమంటాడు హర్మన్ సింగ్ సిద్ధు. అదెలా అంటే తన జీవితంలోని ఓ ఘటనే ఉదాహరణ అంటాడు. 26 ఏళ్ల వయసులో తను నివసిస్తున్న చండీగఢ్ నుండి మిత్రులతో కలిసి హిమాచల్ ప్రదేశ్‌లోని రేణుకా సరస్సు వీక్షించేందుకు ప్రయాణమయ్యాడు. పర్వత మార్గంలో మించిన వేగం కారణంగా కారు ఎత్తు నుండి కిందపడి వెన్నెముకకి బలమైన గాయాలు తగిలాయి. తాను చికిత్స పొందుతున్న పిజిఐ ఆస్పత్రిలో చాలామంది యాక్సిడెంట్ బాధితులు కనిపించారు. చికిత్సా కాలంలో ఒక్కొక్కరి విషయాలు తెలుసుకున్న సిద్ధూకి ఓ విషయం అర్థమైంది.. చాలా యాక్సిడెంట్లకు మద్యపానమే కారణమని. మెడ కింది భాగమంతా చచ్చుబడడంతో తను పూర్తిగా వీల్ చైర్‌కే పరితమవ్వాల్సి వచ్చింది. అయినా కూడా మద్యపానం అంశంపై ఉద్యమం నడిపాడు.

ప్లకార్డులతో ప్రదర్శనలు ఇవ్వడంతోపాటు అవగాహనా సదస్సులని నిర్వహించేవాడు. అప్పటి చండీగఢ్ ట్రాఫిక్ ఎస్పీ అమితాబ్ సింగ్ ధిల్లాన్ సహకారంతో ఒక వెబ్‌సైట్‌ని రూపొందించి రోడ్డు భద్రతపై మరింత సమాచారాన్ని అందించేవాడు. మూడు నెలల్లో లక్షమందికిపైగా తను పొందుపరిచిన సమాచారాన్ని వీక్షించడం తన ఆశయాన్ని మరింత బలపరిచింది.

**కథానాయకుడిగా...**

2007లో 'ఎరైవ్ సేఫ్' ఎన్‌జివో సంస్థని స్థాపించి రోడ్డు భద్రతపై ప్రచారం చేశాడు. దీని ద్వారా ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేసే అవకాశంతోపాటు ఐరాసలో రహదారి భద్రతా అవగాహన మాడ్యూల్స్ రూపొందించే అరుదైన అవకాశాన్ని అందుకున్నాడు. గ్లోబల్ రోడ్ సేఫ్టీ వీక్ కార్యక్రమాల్లో భాగంగా ఐరాస నిర్మించిన ఒక డాక్యుమెంటరీకి కథానాయకుడిగా కూడా ఎంపికయ్యాడు.

భారత దేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు చోటుచేసుకునే రోడ్డు ప్రమాదాల్లో ఒకరు చనిపోతున్నారు. ఏటా ఒక లక్షా యాభై వేలకిపైగా నమోదయ్యే రోడ్డు ప్రమాదాలకి మద్యపానమే ప్రధాన కారణం. ప్రధాన రహదారుల్లోనే ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఈ లెక్కలే అతన్ని హైవేల వెంట పరుగులు తీయించాయి. పానీపట్ నుంచి జలంధర్ రహదారి 291 కి.మీ. మార్గంలో 185 మద్యం దుకాణాలున్నాయనే వాస్తవాలు అతన్ని నిర్ఘాంత పరిచాయి. కొన్ని వేల కుటుంబాలని చీకట్లోకి నెట్టేస్తున్న రహదారి ప్రమాదాలని అడ్డుకునేందుకు హైవేలపై బార్ షాపుల అనుమతులని తొలగించాలంటూ పంజాబ్, హర్యానా హైకోర్ట్‌లో ప్రజా ప్రయోజనా వ్యాజ్యం (పిల్) దాఖలు చేశాడు. ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడమే గాక సుప్రీం కోర్టు నుంచి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు స్టే కోరుకున్నాయనే విషయం ఆశ్చర్యపరిచింది. ఇక ఉద్యమమే సరైందని రహదారి భద్రతా కార్యకర్తలతో కలసి తనే స్వయంగా మద్యం అమ్మకాలని నిలువరించేందుకు ప్రయత్నించడంతో బెదిరింపులు, దాడులు ఎదురయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ తన పోరాటం ఆగలేదు. పలుమార్లు అప్పీల్ చేస్తుండటంతో ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ దీనిపై సుదీర్ఘ విచారణ జరిపింది. విలువైన జీవితాలను కోల్పోవడానికి మద్యం తాగి వాహనాలని నడుపుతుండడమే ప్రధాన కారణమనే విషయాన్ని బలపరుస్తూ సుప్రీం కోర్టు సైతం కఠిన చట్టాలని అమలు చేయాలనే అభిప్రాయానికి రావడంతో జాతీయ అంతర్జాతీయ రహదారులకి 500 మీ.ల దూరంగా మద్యం దుకాణాలుండాలని జారీచేసిన ఉత్తర్వులు ఇటీవలే అమలులోకి వచ్చాయి. ✦

## ఇండెక్స్


ప్రత్యేకం.................3

56 భాషల మాటగాడు

స్టార్........4

ప్రియమైన ఆనందం

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10

ఆక్షన్‌లో అబ్బాయి

విశేషం.............. 11

నేల చిత్రాలు

కవిత్వమ్..............14

అన్నం ముద్దే అతని ఆయుధం


## మరో అడుగు

పదండి ముందుకు




అట్టమీది కథ...6

నా కళ్లతో - 12

వాస్తవ యాత్ర

తెలుసా...................15

ఇలా చూపించాడు...

కథ ...............16

అన్వేషణ

రుచి...........................21

మిల్క్ కోకో చాక్లెట్

బాల నేస్తాలు............23

ఏనుగమ్మ..ఏనుగు

పద వికాసం.....

....24




### చలి మంచుల్లో ...

ఆఫ్రికా దేశాల్లో కొన్ని చోట్ల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల చూపిస్తున్న రాక్షస ప్రవృత్తిని కళ్లముందుంచింది 'ఓ ఆశ కథ'. టాస్మానియన్ డెవిల్ జంతువు విచిత్రంగా కనిపించింది. కొన్ని వేల సంవత్సరాల క్రితం కొన్ని దేశాల్లో గొప్ప ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మించిన ఎన్నో పిరమిడ్ల చరిత్రాంశాలు విశేషంగా ఆకర్షించాయి. అట్టమీద కథ చలి మంచుల్లో ద్వారా చలి దేశాల్లో ప్రజల అనుభవాలు గిలిగింతలు పెట్టించాయి.

**- టి. సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం**

### మానవత్వానికి మరో రూపం

హోప్ కథనం కంటతడి పెట్టించింది. నైజీరియా ఇతర ఆఫ్రికా దేశాల్లోని విచ్ చిల్డ్రన్ దురాచారాన్ని చదివి నిర్ఘాంతపోయాం. తల్లిదండ్రులే తమ పిల్లలను అలా రోడ్డున వదిలేయడం అమానుషం. చిక్కిశల్యమై మరణానికి చేరువైన హోప్‌ను అక్కున చేర్చుకుని, ఆ బాలుడికి మరో జీవితాన్ని ఇచ్చిన అంజాను ఎంత కొనియాడినా తక్కువే. ఫేస్‌బుక్‌లో గతంలో మేము చూసిన ఈ ఫొటోల వెనుక దాగున్న కథను మాకు అందించిన 'స్నేహ'కు అభినందనలు.

**- వడ్డి అంజనాదేవి, రాజానగరం**

### గోల్ఫ్ క్వీన్

**18.12.2016** స్నేహ సంచిక గోల్ఫ్ క్వీన్ అదితి గురించిన పరిచయం బాగుంది. మన దేశంలోనూ మంచి ఆదరణవున్న గోల్ఫ్ ఆట వృద్ధులకే పరిమితమనే అపోహలుండేవి. మారుతున్న కాలానికి తగ్గట్టు అమ్మాయిలూ ఈ ఆటలో ప్రావీణ్యం సంపాదించి ప్రపంచానికి ఆదర్శప్రాయులైనారు. 18 ఏళ్ల వయసులో నెంబర్ వన్‌గా కీర్తి కిరీటం వరించిన అదితికి అభినందనలు. చిన్న వయసులో ఈమె సాధించిన విజయాలు ప్రపంచంలోని యువతకి ఆదర్శప్రాయంగా నిలుస్తాయి.

**- ఎన్.సత్యనారాయణాచార్యులు, తెనాలి**

### పుస్తక ప్రేమికులకు మాత్రమే

ఈ వారం స్నేహలో పుస్తక ప్రేమికులకు మాత్రమే శీర్షికతో వచ్చిన అంశం నన్ను అబ్బురపరిచింది. బుక్స్‌తోపాటు పుస్తక ప్రేమికులకి అనువుగా అందులో హాస్టల్‌ని తీర్చిదిద్దడం మెచ్చుకోదగిన విషయం. కొన్ని గ్రంథాలయాల్లో చిందరవందరగా వుండే పుస్తకాలను చూస్తే ఒక్క సెకను కూడా అక్కడ వుండాలనిపించదు. అలాంటి పరిస్థితులకి భిన్నంగా ఇక్కడ పాఠకులు కాస్త సేదతీరేందుకు వీలుగా వసతిని కల్పించడంతోపాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడం అభినందనీయం.

**-కైప నాగరాజు, అనంతపురం**

### ఆకట్టుకున్న చలి మంచుల్లో

చేతకాదు చేయలేను అనే మాటలు విజయాలని సాధించనీకుండా చేస్తాయి. పడిలేచే కెరటంలా చేసే సాధనతో విజయాన్ని సాధిచగలం అని రుజువుచేసింది అదితి. నాలుగు కాలాల్లో ఒకటి చలికాలం. ప్రకృతి అందం ఆహ్లాదకరం. మంచు ముద్దలు ఆహ్లాదకరంగా వున్నాయి. పుస్తక ప్రేమికులకు మాత్రమేలో అందించిన లైబ్రరీ తరహాలో మన దేశంలో లైబ్రరీలు వుంటే అందరూ పుస్తక ప్రేమికుల వుతారు. ఈజిప్ట్‌లోని పిరమిడ్‌లు చరిత్ర సృష్టించాయి. ఈజిప్టువాసులు ప్రాధాన్యత నిచ్చిన పిరమిడ్ ప్రపంచం బాగుంది. పైసా లేకుండా 16ఏళ్లు గడిపిన హెడ్మాని మెచ్చుకోవాలి. హోప్ ముద్దొస్తున్నాడు. మిఠాయి మినియేచర్ బాగుంది.

**- బొడ్డేపల్లి కనకలక్ష్మి, ఆముదాలవలస**

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్ : snehaweekly.praja@gmail.com

ప్రత్యేకం

# 56 భాషల... మాటగాడు

## అలా ఎలా అనేస్తాడు

**ఈ ఏడాది ఎలాగైనా ఓ కొత్త భాష నేర్చేయాలని న్యూ ఇయర్ రెజల్యూషన్ తీసుకున్నారా..! ఆల్ ది బెస్ట్ ఆ విషయంలో మీకు కాస్త ప్రేరణనిచ్చేందుకు మీకో బహుభాషా కోవిదుణ్ని, పదుల భాషల మాటగాణ్ని పరిచయం చేసేస్తున్నాం. అతడికి మాట్లాడటమే జీవితం... మీకు అంతో కొంతో కొత్త మాటలు వ్యాపకం. అందుకే ఇతడి మాట వినుకోండి. 5 ఏళ్ల చిరుప్రాయంలోనే పరభాషను నేర్చుకుని నేడు 56 భాషలను మాట్లాడుతూ, 70 భాషలను అర్థం చేసుకుంటున్నాడు 32 ఏళ్ల మొహమ్మద్ మెసిక్. రికార్డుల మాట పక్కన పెడితే తానో గొప్ప ప్రయత్నం చేస్తున్నాడు.. కాలక్రమేణ కనుమరు గవుతున్న భాషలకు ప్రాణం పోయాలని.**



చిన్నతనంలో యుగోస్లేవియా పారిశ్రామిక నగరమైన టుజ్లాలో పెరిగాడు మొహమ్మద్. పలకా బలపం పట్టాల్సిన వయస్సులోనే పరభాషలో తల్లిదండ్రులతో మాట్లాడి తనలోని అసాధారణ ప్రతిభతో షాక్‌నిచ్చాడు. ఈ షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఒకసారి తన కుటుంబంతో సెలవులకు గ్రీస్ పర్యటనకు వెళ్లారు. అక్కడ పొరుగువారు మాట్లాడుకుంటుంటే తీక్షణంగా వారి మాటలను వింటూ హావభావాలను గమనిస్తూనే గ్రీకు భాషను నేర్చుకున్నాడు. పర్యటన అయిపోయి తిరుగు ప్రయాణంలో అనుకోకుండా కారు చెడిపోయింది. రిపేరుకు లోకల్ మెకానిక్ దగ్గరికి వెళ్లి సమస్యను ఎలా చెప్పాలో అర్థంకా ని పరిస్థితిలో మొహమ్మద్ తండ్రి ఉండగా, అదే సమయంలో మెకానిక్‌తో గ్రీకుభాషలో తన కొడుకు మాట్లాడటం చూసి తల్లిదండ్రులు ఒక్క క్షణం నిర్ఘాంతపోయారు. అప్పుడు మొహమ్మద్ వయస్సు 5 సంవత్సరాలు. బోస్నియాలో అంతర్యు ద్ధం జరిగే సమయానికి మొహమ్మద్ వయస్సు 9 సంవత్సరాలు. ఆ సమయంలో స్వీడిష్ సైనికులు అక్కడే స్థావరాలు ఏర్పాటు చేసుకోవడంతో వారితో పరిచయం పెంచుకుని స్వీడిష్ భాషను సొంతం నేర్చేసుకున్నాడు. యుద్ధానంతరం వారితో బాటు హంగేరీ పర్యటనకు వెళ్లి హంగేరియన్ల భాషను రుచి చూశాడు. ఆ సమయంలో వాళ్ల అమ్మమ్మ హంగేరీ భాష మనకు అవసరం లేదు. నేర్చుకోవద్దని పలుమార్లు చెప్పినా లొట్టలేసుకుంటూ పదాలు నేర్చుకున్నాడే కానీ కొత్త భాషలపై తన జిహ్వాచాప ల్యాన్ని మాత్రం వదుల్చుకో లేదు. పర్య టన నుంచి వచ్చాక హంగేరీ భాష నేర్చు కున్న విషయాన్ని అమ్మమ్మ దగ్గర దాచిపెట్టాడు.

ఒకేసారి పలు భాషల్లో వాగేస్తూ అదేదో ఏలియన్‌లానో, సైబోర్గ్‌లాగో మొహమ్మద్ కనిపించే సరికి కొంతకాలానికి తమ కొడుకులో ఉన్న అసాధారణ ప్రతిభ గురించి పట్టించుకోక తప్పలేదు తల్లిదండ్రులకు. పిల్లవాడిలో ఇంత తెలివి తేటలు ఎలా వచ్చాయనే విషయంపై డాక్టరును కలిశారు. డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి అతనికి ఆటిజమ్ ఉందని నిర్ధారించారు. దీని ప్రభావం వల్లనే చిన్నవయస్సులోనే ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా సులువుగా విదేశీ భాషలను నేర్చుకోగలుగుతున్నాడని చెప్పారు. ఒకసారి తన స్నేహితుడు వ్యాపార నిమిత్తం లాట్విన్ భాష నేర్చుకోమని కోరగా రెండు వారాలలోనే బాల్టిక్ భాషలపై పట్టు సాధించాడు. ఇందుకు యూట్యూబ్, రెండు పుస్తకాలు, 43 కార్టూన్స్ సహాయంతోనే అవలీలగా నేర్చుకోగలిగాడు. 12 యేళ్లప్పుడు బోస్నియా యూదు సంఘ అధ్యక్షుడు రేడియో కార్యక్రమంలో హిబ్రూలో మాట్లాడుతుంటే వింటూ హిబ్రూ భాషపై పట్టు సాధించాడు. జుడాయిజంలోని మూడు భాషలైన లాటినో, యిడ్డిష్, హిబ్రూ భాషలను కేవలం ఆన్‌లైన్ ద్వారానే ఒకేసారి నేర్చుకున్నాడు. హిబ్రూ అనేది పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు ముఖ్యమైన భాష. ఆ సమయంలో యూరోవిజన్ పాటల పోటీ కొన్ని సంవత్సరాలు జరిగింది. ఇజ్రాయెల్ పాటలను రోజంతా వింటూ పాడుకుంటూ ఉండేవాడు. సహజంగా 32 ఏళ్లు అనగానే బాధ్యతలలో నిమగ్నమవుతుంటారు. అదే వయస్సులో మొహమ్మద్ విదేశీ భాషలను సులభంగా నేర్చుకునే అద్భుత సామర్థ్యమున్నా పట్టుదలగా అధ్యయనం చేస్తూ సాధన చేసేవాడు.

విదేశాలలో జరిగే సెమినార్‌లు, ఉపన్యాసాలు, శిక్షణలని ఏడాదికి 200 రోజులు విమానాలలోనే తిరుగుతుంటాడు. లక్ష్యసాధన కోసం నిరంతరం కష్టపడి విజయాన్ని సాధిస్తాడు. ఒకదానితో ఒకటి పొంతన లేని 56 భాషలను ఆకట్టుకొనే విధంగా మాట్లాడటం అతని నైజం. ఇంగ్లీషు, పోర్చుగీసు, జపనీస్, జార్జియన్, కిన్యర్వాండా (రువాండా అధికారిక భాష), క్యూచ్యూ (దక్షిణ అమెరికా మధ్య ఉండే ప్రజలు మాట్లాడే భాష) లాంటి విదేశీ భాషలు ఎన్నో నేర్చుకున్నాడు. రోమేనియన్ భాష నిజమైన రొమేనియన్ల కంటే బాగా మాట్లాడగలడు. డబ్బు సంపాదనే ప్రధాన ధ్యేయం కాకుండా ప్రపంచవ్యాప్తంగా స్నేహితులను తయారు చేసుకోవడం ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవచ్చనేది అతని ఉద్దేశం. గొప్ప గొప్ప భాషా శాస్త్రవేత్తలు సైతం 50 భాషలు మించి మాట్లాడటం అసాధ్యమనే విషయాన్ని అంగీకరిస్తారు. మాతృభాషతో కలిపి 8 భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటారు. (శాస్త్రీయ, సాంకేతిక వ్యక్తీకరణతో కలిపి) కానీ అవలీలగా ఆఫ్ సెంచరీకి మించిన భాషలు ఏకధాటిగా మాట్లాడే వ్యక్తిని ఇప్పుడే చూస్తున్నాం. ఇలాంటిదే నిజమైన డీల్ అంటాడు మొహమ్మద్.

**- ఇహాశ్రీ**

# ప్రియమైన ఆనందం



శ్రీదేవి అంటే ప్రాణం ఓ అమ్మాయికి. సినిమాల్లో ఆమెను చూస్తూనే పెరిగింది. ఆమెలానే మంచి యాక్టర్ కావాలనే కలనూ పెంచుకుంది. ఓసారైనా శ్రీదేవితో కలసి నటిస్తే చాలు అనుకుని తెరంగేట్రం చేసే లోపు శ్రీదేవి ఇన్నింగ్స్ ఆగిపోయింది. అయినా ఆ అమ్మాయి కల నెరవేరింది. 'ఇంగ్లిష్-వింగ్లిష్' చిత్రంతో తన ప్రియమైన తారతో కలసి నటించిన ఆనందాన్ని దక్కించుకుంది ప్రియా ఆనంద్.

ప్రియా ఆనంద్ చెన్నైలో జన్మించింది. తల్లి రాధ తమిళయన్. తండ్రి భరద్వాజ్ సింగ్ సగం తెలుగు, సగం మరాఠీ. వీరి ఏకైక సంతానం ప్రియా. అసలు పేరు ప్రియా భరద్వాజ్ ఆనంద్.

- ప్రియ అమ్మానాన్న హైదరాబాద్, చెన్నై ప్రాంతాలకు చెందినవారు కావటంతో రెండు చోట్లా తను పెరిగింది. రెండు ప్రాంతాల నేపథ్యం బాగా తెలుసు.
- తెలుగు, తమిళం అనర్గళంగా మాట్లాడటమే కాక ఇంగ్లీషు, బెంగాలీ, హిందీ, మరాఠీ, స్పానిష్ భాషలు కూడా నేర్చుకుంది. ఆమె ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. సునీ అల్బానీ యూనివర్శిటీలో కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం పూర్తి చేసింది.
- చదువుకునే రోజుల్లోనే టీవీ స్టేషన్‌లో పనిచేసేది.
- 2008లో విదేశాల నుంచి తిరిగి వచ్చి చెన్నైలోని తాతయ్య ఇంట్లో ఉంటూ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. టెలివిజన్ వాణిజ్య ప్రకటనల్లో నటించింది.
- ప్రియాకు శ్రీదేవి అంటే చాలా ఇష్టం. ఆమె నటించిన 'క్షణక్షణం' ఫేవరెట్ చిత్రం.
- ప్రియా తమిళంలో అహ్మద్ దర్శకత్వంలో 'వామనన్' (2009) చిత్రంతో వెండితెరపై అరంగేట్రం చేసింది. ఇదే తన మొదటి యాక్షన్-థ్రిల్లర్ సినిమా. కానీ అంతకుముందే 'పుగైపాదం' చిత్రాన్ని ఒప్పుకున్నా విడుదలకు ఆలస్యమైంది.
- 2010లో తక్కువ వ్యవధిలోనే వరుసగా మూడు చిత్రాల్లో నటించింది.
- శేఖర్ కమ్ముల దర్శకత్వంలోని పొలిటికల్ సినిమా 'లీడర్'తో తెలుగు తెరపై అరంగేట్రం చేసింది.
- తను చెన్నైలో మోడలింగ్ చేస్తున్నప్పుడు శేఖర్ కమ్ముల అసిస్టెంట్ డైరెక్టర్ తనని ఓ సామాజిక మాధ్యమంలో చూసి కాల్ చేశారట.
- లీడర్‌లో తను పోషించిన జర్నలిస్టు పాత్రకు ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన అందుకుంది. విమర్శనాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది.
- తను నటించిన సినిమాల్లో లీడర్ చిత్రమంటే చాలా ఇష్టం. దానివల్లే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఈ సినిమాను మొదటగా రాజమండ్రి పబ్లిక్ థియేటర్లో చూసింది.
- లీడర్ సినిమాలో తన పాత్రకు డబ్బింగ్ తనే చెప్పుకోవడంతో ప్రేక్షకుల నుంచి ఎన్నో ప్రశంసలు అందుకుంది.
- ప్రియా స్వతహాగా హైపర్ యాక్టివ్ అమ్మాయి. 2010లో దిల్‌రాజ్ దర్శకత్వంలోని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా 'రామరామ కృష్ణ కృష్ణ'లో అలాంటి పాత్రలోనే నటించింది. ఇది లీడర్ సినిమాలోని పాత్రకు పూర్తి భిన్నమైనది.
- తమిళంలో 'చెన్నై, అరిమానంబి' చిత్రాలు ఈ ముద్దుగుమ్మ స్థాయిని పెంచాయి.
- 2011లో ప్రియా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో 'సేవ్ ద చిల్డ్రన్ (పిల్లల రక్షణ) ప్రచారానికి అంబాసిడర్‌గా ఎంపికయ్యారు.
- తెలుగులో 180, కో అంటే కోటి చిత్రాలు చేశాక పూర్తిగా తమిళ సినిమాలతో బిజీ అయ్యింది.
- 2011లో బాల్కీ నిర్మించిన హిందీ చిత్రం 'ఇంగ్లిషు వింగ్లిషు' చిత్రంతో బాలీవుడ్‌లో రంగప్రవేశం చేసింది. అంతేగాక ఆమె వీరాభిమాని శ్రీదేవి సరసన నటించే అవకాశం దక్కడంతో తన ఆనందానికి అవధులు లేవు.
- 2013లో హిందీ కామెడీ చిత్రం 'ఫక్రీ'లో ప్రధాన పాత్ర పోషించింది.

# నవ్వుల్ - పువ్వుల్




## ఏం పాజిటివ్

**సుబ్రావ్ :** ఏంట్రోయ్ మంచి హుషారుగా కనిపిస్తున్నావ్.

**అప్రావ్ :** కొత్త ఏడాది తొలి రోజు కదరా.

**సుబ్రావ్:** కానీ, పాత ఉద్యోగం, పాత బాస్, కొత్త టార్గెట్లు అంతా పాత జీవితమే కదరా.

**అప్రావ్ :** నువ్ ఉండాల్సినోడివి రా..!

## పెద్ద పండగ



**సామ్రాజ్యం :** ఇదేదో పండగలా ఆ ఇస్త్రీ బట్టల్ని వేసుకుని కూర్చున్నారేంటండి. ఈ రోజు ఆఫీస్ లేదు ఆదివారం.

**చక్రవర్తి :** అదే కొత్త ఏడాదొచ్చిన గొప్ప పండగ. కాసేపు విశ్రాంతిగా ఉండనివ్వు.

## కిసుక్కు

– ప్రతి కొత్త సంవత్సరంలో నేను కొన్ని రెజల్యూషన్స్ అనుకుంటాను. ఈసారైనా పాత రెజల్యూషన్స్ ట్రై చేయాలని.

– అర్ధరాత్రి అబద్ధాలు చెప్పడం మొదలయ్యేది న్యూ ఇయర్ రోజే.

– ఏంటో విచిత్రం డిసెంబర్ 31 అర్ధరాత్రి క్షణం దాటగానే అన్నం తిని ఏడాదైనట్టు, సినిమా చూసి ఏడాదైనట్టు, స్నానం చేసి ఏడాదైనట్టు అనిపిస్తుంది.




నా కార్టూన్

వి. రామకృష్ణ, విజయవాడ

## ఈ ఏడాదన్నా..!



ఇక నుంచైనా పొద్దునే లేచి వాకింగ్‌కో, జిమ్‌కో వెళ్దామనుకున్నా ఏం ప్రయోజనం న్యూ ఇయర్ పార్టీ అయ్యేసరికి తెల్లారింది. లేచి చూసే సరికి పగలు 12 అయ్యింది. ఈ వారం కష్టమే. తర్వాత నెలా... తర్వాత మళ్లీ కొత్త ఏడాది. ప్చ్.

## రెజల్యూషన్స్

ఈ ఏడాదైనా చాటింగ్ తగ్గించాలని రెజల్యూషన్ తీసుకుంటే ఇదేంటి క్షణం కాలేదు ఒకేసారి వంద మందికి న్యూ ఇయర్ మెస్సేజ్‌లు పెట్టాలని వేళ్లు దురద పుడుతున్నాయి.

## బాబోయ్

కనీసం పది పుస్తకాలు చదవాలి, కొత్త హాబీలో పడాలి, చిన్న చిన్న బైక్ రిపేర్లు సొంతగా చేయగలగాలి... ఇంకా బాబోయ్ ఎన్ని రెజల్యూషన్స్. నా వల్ల కాదు. వీటన్నింటి గురించి ఆలోచించడానికే ఏడాదైపోయేలా ఉంది.

కిసుక్కు సిత్రం



ఏంటి.. అప్పుడే న్యూ ఇయర్ పాతదైపోయిందా..!

# మరో అడుగు

## పదండి ముందుకు

**కళ్ల ముందు సత్యం, కరిగిపోయే స్వప్నం కాలం. ఆనకట్ట వేసుకుంటే నిల్వ వుండిపోయే నదీ జలం వంటిది కాదు, వున్నప్పుడే వినియోగించుకోకపోతే తర్వాత దక్కని విద్యుచ్ఛక్తి వంటిది కాలం. ఎంతగా మనిషిని శాసించడానికి ప్రయత్నిస్తుందో తనను అదుపులో పెట్టగలిగిన వారికి అంతగా లోబడిపోయేది కాలం అన్నాడు శ్రీశ్రీ. జీవితంలో అనేక సమస్యలు వుండొచ్చు వుంటాయి. కాని అనుకున్న ప్రకారం పనిచేస్తూ ఆలోచననూ ఆచరణనూ ఆశలనూ ఆశయాలనూ మేళవించుకోగలిగినప్పుడు సంతోషం సంతృప్తి మీ స్వంతమే. అలాంటి అంచనాకు అందివచ్చిన అద్భుత సందర్భం నూతన సంవత్సరాగమనం.**

**తెలకపల్లి రవి**

తెలుగులోనైతే దుర్ముఖి, విజయ, వికృత, ప్రభవ ఇలా సంవత్సరాలకు పేర్లున్నాయి గాని ప్రపంచమంతా చలామణిలో వున్న ఇంగ్లీషు క్యాలెండర్‌కు అంకెలే. ఏది ఏమైనా ఏడాది కొండ గుర్తు అనుకుంటే ఏడాది కిందట లేదా ఈ ఏడాదిలో ఏమనుకున్నాము, ఏం చేశాము, అసలేమైనా అనుకున్నామా? ఏమీ అనుకోకపోతే ఇప్పుడైనా, వచ్చే ఏడాదికైనా ఏమైనా అనుకుందామా అని చూసుకోవలసిందే. అలాంటి ఆలోచనే లేకపోతే జీవితం చీకట్లో తడుములాటగానే మారిపోతుంది. ప్రతి వారికి ఏవో ఆకాంక్షలు ఆశలూ ఆశయాలు వుండనే వుంటాయి. తమ విద్యా వుద్యోగ వృత్తి వ్యాపారాలు కుటుంబాలకు సంబంధించి ఏదో అనుకుంటూ వుంటారు. మరి కొద్ది శాతం మంది సమాజ పరంగా సంస్థాగతంగా ప్రణాళికలు అనుకుని వుంటారు. పాత పద్ధతులు సరిగ్గా లేకపోతే కొత్త పుంతలు తొక్కాలని భావించి వుంటారు. ఇదో నిరంతర ప్రక్రియ. డైరీలు రాసే అలవాటున్న వారు లేదా నోట్‌ప్యాడ్‌లు వుపయోగించేవారు కొంతమందైతే అనేక మంది ఆలోచనలు వారి మస్తిష్కాల్లోనే బంధితమై వుంటాయి. కొత్త ఏడాది ఆరంభంలో వాటిని పునరంచనా వేసుకోవలసిందే.



- మన శక్తి సామర్థ్యాలు పెంచుకున్నామా లేక ఏ కారణంగానైనా తగ్గు ముఖం పట్టాయా? ఇప్పుడెలా పెంచుకోవాలి?
- వున్న శక్తికి తగిన ఫలితాలు సాధించగలిగామా? ఫలితాలు ఎలా సాధించడం?
- ఆర్థిక స్థితిగతులు అదుపులోనే వున్నాయి కదా, శక్తికి మించిన భారంలో కూరుకుపోయామా? పోతే బయటకెలా రావాలి?
- కుటుంబం పట్ల, సమాజం పట్ల మన బాధ్యతను సవ్యంగా నెరవేర్చినట్టేనా? చేయగలిగీ చేయలేకపోయినవేమైనా ఈ ఏడాది ఎలా చేయాలి?
- మంచిని ప్రోత్సహించడానికి, చెడును నిరోధించడానికి ఈ ఏడాది ఎలా అడుగేయాలి?
- పిల్లల పట్ల, జీవిత భాగస్వాముల పట్ల, పెద్దల పట్ల మన వంతు శ్రద్ధ పెంచడమెలా?
- ఏ విషయంలోనైనా ఆశాభంగం కలిగి వుంటే మళ్లీ అలా జరక్కుండా ఏం చేయాలి?
- కొత్త విషయాలు నిపుణతలు ఏ మాత్రమైనా సాధించడానికి ఏంచేయాలి?
- క్రమశిక్షణ, శ్రమ శిక్షణ ఇంకా ఎలా మెరుగుపర్చుకోవాలి?
- మనల్ని అభిమానించే ఆదరించే వారి పట్ల

బాధ్యత నెరవేర్చడం ఎలా?

- ఇతరులతో మన స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడం ఎలా?

ఇలా అనేకానేక కోణాల నుంచి కొత్త ఏడాది ప్రణాళిక రూపొందించుకోవాలి. గత ఏడాదిలో సానుకూల ఫలితాలుంటే మరింత మెరుగు చేసుకోవచ్చు. ప్రతికూల ఫలితాలుంటే సరిదిద్దుకోవచ్చు. అనుకున్నది సాధించామా లేదా అని చూసుకొన్నప్పుడు మనకు మనమే మార్కులు వేసుకునే మాష్టార్లలాగా నిర్ణయాలకు రావచ్చు. ఫలితాల అంచనాలో ఇతరుల పట్ల ఒకింత ఉదారంగా వుండొచ్చునేమో గాని ఎవరికి వారు మినహాయింపులు ఇచ్చుకోకూడదు. సమాజం అంటే వ్యక్తుల సమూహమే గనక వ్యక్తిగత స్థాయిలో జరిగే ఈ పరిశీలనలు అందరికీ ఉపయోగపడతాయి. నిర్ద్వంద్వంగా అందులో సంతోషించవలసింది వుంటే తమ వరకూ తప్పక సంతోషించి ఆ పైన సమిష్టి అంచనా కోసం ఎదురు చూడాలి. ఆ రెంటికీ తేడా వస్తే మరోసారి పరిశీలించుకోవాలి. అంతేగాని విమర్శలు వస్తే భరించలేకపోవడం లేదా అవన్నీ నిజమే అనుకుని అతిగా కుంగిపోవడం తగని పనులు.

జీవితంలో ప్రాధాన్యతా క్రమం చాలా కీలకమైంది. ఏది ప్రథమం, ఏది ద్వితీయం.. ఏది ప్రధానం, ఏది అప్రధానం అన్న విచక్షణ వుండాలి. ప్రధానాంశాల్లో ప్రగతికి ప్రాముఖ్యత నిచ్చి పరిశీలించుకోవాలి. అందరూ అన్ని వేళలా ఒకే ప్రాధాన్యతలు పాటించడం అనవసరం. దాని వల్ల శక్తి యుక్తులు పూర్తిగా సద్వినియోగం కావు కూడా. ఒక వేళ ఆశించిన ఫలితాలు కలక్కపోయినా అనేక అపశ్రుతులు ఎదురైనా కాలం అక్కడే ఆగిపోదని గుర్తుంచుకోవాలి. భవిష్యత్తు ప్రతివారి కోసం పరుచుకునే వుంటుంది.

- నేను సైతం భువన భవనపు బావుటానై పైకి లేస్తాననే విశ్వాసం ప్రతి ఒక్కరికీ అవసరం. అయితే వ్యక్తిత్వ వికాసంతో పాటు పదిమందితో కలసి నడవడంలో వున్న సహజీవన సౌందర్యాన్ని అర్థం చేసుకోవాలి. వ్యక్తులు గానే గాక సమూహాలు గానూ సమీక్షించుకోవాలి. అందులో మొదటిది కుటుంబం.

కుటుంబం ఎప్పుడూ ప్రజాస్వామిక ప్రక్రియలో వుండేలా చూసుకోవాలి. అందుకు మొదటి మెట్టు ఉమ్మడిగా లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఆ దిశలో నడతను పరిశీలించుకోవడం.. జరగాలి.

- కుటుంబంలో తరచూ ప్రస్తావనకు వచ్చే సమస్యలు
- ఆరోగ్య విషయాల్లో అప్రమత్తత
- చదువు సంధ్యలపై తగు శ్రద్ధ
- జమ ఖర్చుల నిష్పత్తి అదుపులో వుంచుకోవడం
- అనవసరమైన వాటిని కొనడం, అత్యవసరమైన వాటిని దాటేయడం జరుగుతున్నదా?
- ఏడాదిలో ఒక్కసారైనా ఏదైనా చిన్నదో పెద్దదో పర్యాటక యాత్ర
- స్నేహ సంబంధాలు.. మన కారణంగా ఏవైనా సంబంధాలు దెబ్బతిని వుంటే పునరుద్ధరించుకోవడం ఎలా?
- కుటుంబ నిర్వహణ భారం క్రమబద్ధంగా పంపిణీ.. శ్రుతి మించిన బద్ధకాన్ని వదిలించుకోవడం
- గృహిణికి కనీస విశ్రాంతి విరామం
- రేపటి తరం మనుషులైన పిల్లల జీవితం పట్ల సరైన దృక్పథం వారి పురోగతికి సహకారం
- దురలవాట్లు లేదా అరాచకత్వం ఛాయలు కనిపిస్తున్నాయా? బద్ధకం మనను మింగేస్తున్నదా?



## సమిష్టి బృందాలు

ఇక సంస్థలు ఏ విధమైనవైనా సరే వాటికి కొన్ని లక్ష్యాలుంటాయి. లక్షణాలుంటాయి. గమ్యాలుం టాయి. గమనమూ జరిగి వుంటుంది. అందులో పైనున్న బాధ్యులు నిర్వాహకులు లేదా యాజమాన్యాలు నిర్ణయించే విషయాలు అనేకం వుంటాయి. అయితే అమలుకు వచ్చేసరికి మళ్లీ సమిష్టిగానే అమలవుతాయి. ఆ పరిధిలో సంస్థల పురోగమన తిరోగమనాలు అందరికీ కనిపిస్తుం టాయి. అయితే పైకి కనిపించే వాటితోనే అంతిమ నిర్ధారణలకు రావడం సరికాదు. నిర్వాహకులు మోస్తున్న విషయాలు చాలా వుంటాయి. కనుక వీటిలో ఉమ్మడి నియమావళి పరిధిలో పరిశీలన చేసుకోవలసి వుంటుంది.

## ఇక ప్రైమ్ టైమ్ సంగతి రోజూ చూడండి

9 గంటలకు అటూ ఇటూగా రోడ్లన్నీ కిక్కిరిసి వుంటాయి. అలాగే సాయింత్రం 5-7 మధ్యన కూడా. అంటే ఇవి చాలా కీలకమైన వేళలన్న మాట. మీ వృత్తిని బట్టి మీకూ ఏదో సమయం వుంటుంది. దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. దాన్ని నిరర్థకంగా పోగొట్టుకోకూడదు. ఆ సమయంలో ఎవరో ఆగంతుకులు వచ్చారని నిస్సహాయంగా బలైపోకూడదు. మీ సమయం మీ చేతుల్లో వుండాలి. మీరు బాగా పనిచేయగలిగే సమయంలో కొంతైనా కుటుంబం కోసం వెచ్చించాలి. లేకుంటే అలసి సొలసి కేవలం సపర్యలు చేయించుకోవడానికి మాత్రమే గృహ ప్రవేశం చేసేట్టయితే మీరు అతిథులుగానే మిగులుతారు. అలాగే కుటుంబానికి సంబంధించిన చిన్న చితక పనులలోనే మునిగి తేలుతూ సమాజానికి సంస్థలకు సంబంధించిన కీలకమైన పనులను నిర్లక్ష్యం చేస్తే మీరు స్వార్థపరులై పోతారు. రెంటినీ సమన్వయం చేసుకునే విధంగా సమయ పాలన జరగాలి. నాణ్యమైన సమయాన్ని నాణ్యమైన పనులకు కేటాయిం చుకోవాలి. అలాగే ఏ పనైనా ఎప్పుడైనా చేయగల నైపుణ్యం సంతరించుకోవాలి.

కాలాన్ని గొప్ప సామ్యవాది అందరికీ ఒకే విధంగా అందుబాటులో వుంటుంది అంటారు గాని అది పూర్తిగా నిజం కాదు. పని చేసే వారం తా ప్రైమ్‌టైమ్ యాజమాన్యాలకు ధారా దత్తం చేసినట్టే లెక్క. అది గాక మిగిలిన సమయం లోనే విచక్షణగా ఉపయోగించు కోవడం సాధ్యపడుతుంది. కార్యాలయాల్లో వత్తిడి లేదని సుత్తి వేసుకుంటూ గడిపేస్తే మరింత నష్టం.

మహిళలు కబుర్లలో మునిగితేలతారు అని ఆడిపోసుకోవడం తప్ప కార్యాలయాల్లో కాఫీ హెటళ్లలో దమ్మిడికీ పనికి రాని దండగ మాటలతో వృథా చేసే వారు అందరిలోనూ వుంటారు. ఇప్పుడు




సెల్లుఫోన్ వచ్చాకనైతే అరగంట అనవసరమైన మాటలతో గడిపేయడం సర్వసాధారణమై పోయింది. ఈ విషయాల్లో జాగ్రత్త తీసుకుంటే ఇవన్నీ కాలాన్ని మిగుల్చుకోవడానికి మార్గాలు. ఈ రోజుల్లోనైతే బిజీ బిజీ అంటూనే లేజీగా గడిపేవారికి కొదువలేదు. మీరు కబుర్లలో మునిగి తేలి సమయం పోగొట్టుకోవచ్చు. టీవీ ముందే గంటల తరబడి కరగించేయవచ్చు. కనుక సమయం చాలడం లేదనడానికి కారణమేమిటన్నది ఆలోచించుకోవాలి. ఇది జరగాలంటే ఖాతా పుస్తకాల తనిఖీ (ఆడిటింగ్) లాగా టైమ్ ఆడిటింగ్ చేసుకోవాలి. ఎంత సమయం ఎంత ప్రయోజనకరంగా గడిపామనేది విమర్శనాత్మకంగా చూసుకుంటే తెలుస్తుంది. తద్వారా దేనికి ఎంత సమయం అవసరం అన్నది కూడా స్పష్టమవుతుంది.

రైతు రుతువును బట్టి పంట వేసుకున్నట్టే ప్రతివారూ కాల క్రమణికను బట్టి కర్తవ్యాలు రూపొందించుకోవాలి. ఎందుకంటే మన కోసం ఏదీ ఆగదు. మనం కోరుకున్నంత మాత్రాన ఏదీ జరగదు. మనిషి తలుచుకుంటే ఏదైనా చేయవచ్చున్న మాట నిజమే గాని అది నిర్దిష్టమైన కాలమాన పరిస్థితుల్లోనే సాధ్యమవుతుంది. కనుక మొదట చేయవలసింది కాలాన్ని సరిగ్గా వినియోగించుకోవడం, కాల గమనాన్ని సవ్యంగా అర్థం చేసుకోవడం.

వారానికేడు రోజులు మనకి.. రోజుకు ఇరవై నాలుగు గంటలు.

వాడుకో మానుకో అంతే జీవితం.. అంటూ రష్యన్ కవి వ్లదీమర్ మయకోవస్కీ గొప్ప సత్యాన్ని కవితాత్మకంగా చెప్పాడు.

కొత్త ఏడాది ఈ తరుణంలో అంతకుముందు కాలాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని గడిచి పోతున్న ఏడాదిని పరిశీలించుకుంటే మరింత మెరుగైన నూతన సంవత్సరాన్ని రూపొందించుకోగలుగుతాము. అందుకు అట్టే వ్యవధి లేదు గనక వెంటనే రంగంలో దిగండి మరి. సకాలంలో చేస్తే సకలం సాధ్యమే.

## నిముషాలు.. సంవత్సరాలు.. జీవితం

కొంతమంది తెల్లవారుఝామున మరికొందరు కాస్త పొద్దెక్కాక ఇంకా కొందరు బాగా ఆలస్యంగా నిద్ర లేవడం దగ్గరే ఈ తేడా మొదలవుతుంది. ఎన్టీరామారావు త్వరగా పడుకుని తెల్లవారుఝామున రెండున్నరకే లేచి తెల్లవారే సరికి యోగాసనాలు పనులు పూర్తి చేసుకునేవారు. జీవితంలో తీరిక లేకుండా పని చేసేవారందరి పొదుపులేవడం దగ్గరే మొదలవుతుంది. మీరు ఆలస్యంగా లేచినా ప్రపంచం ముందే సిద్ధమై పోతుంటుంది. అక్కడే సగం దెబ్బ తిన్నారన్న మాట.

రెడీ కావడం ఎంత త్వరగా చేసుకోగలుగుతారనే దానిపై చాలా సమయం కలసి వస్తుంది. అంత ఆలస్యం ఎందుకవుతుందో కూడా తెలియకుండానే సాగదీసి సమయం వృథా చేస్తుంటారు. వారి కోసం మొత్తం అందరూ నిరీక్షణలో మునిగి వుండాల్సి వస్తుంది. ఈ రెంటినీ సరిచేసుకోగలిగితే సగం సమయం కలిసి వచ్చి నట్టే. సమయ పాలన, కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం ఆదర్శమే కాదు, అవసరమైన విషయాలు. వివిధ కాలాల్లో వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన వారు ఈ సంగతి చెబుతూనే వున్నారు.

❑ అమెరికా మొదటి అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్‌కు సమయమంటే సమయమే. ఒకసారి ఆయన గుర్రాలు కొనడానికి తెల్లవారుఝామున అయిదు గంటలకు రావలసిందిగా చెప్పారు. అప్పటికే వెళ్లి

## ఏది ముందు..?

తప్పని సరిగా చేయవలసిన పనులు, తక్షణమే చేయవలసిన పనులు అని పనులు రెండురకాలు తప్పక చేయవలసిన పనులను ప్రాధాన్యతా క్రమంలో చేసుకుంటూ పోకపోతే అవి గొంతు మీదకు వస్తాయి. అనుకోకుండా వచ్చిపడేవి అర్జెంటు పనులు తప్ప పేరబెట్టి పేరబెట్టి ఆఖరి ఘడియలో చేసేవి ఆ కోవకు రావు. ఒక వ్యాధిని ముందే చూపించుకోగలిగితే మామూలు మందులతోనే నయం కావచ్చు. ముదిరిపోయిన తర్వాత అత్యవసర చికిత్స చేసినా ఫలితం వుండకపోవచ్చు. పరీక్షలకు ముందుగా చదువుకోకపోతే దగ్గరకొచ్చాక పరుగులు తీసి ముక్కున పట్టుకుని రాయాలి. పనులైనా అంతే. ఎలాగోలా పూర్తిచేయడం తప్ప చేయాలనుకున్నట్టు చేయడం వుండదు. అదే ఒక ప్రణాళిక ప్రకారం చేస్తే ప్రామాణికంగానూ చేసుకోవచ్చు. ఇదో ప్రాథమిక సూత్రం. చాలామంది పాటించనిది. కాలాన్ని సరిగ్గా ఉపయోగించుకోగలిగితే లక్ష్యాన్ని తప్పక చేరుకోవచ్చు. అలా గాక అతి ధీమాతో అలక్ష్యంతో సమయం వృథా చేసుకుంటే తర్వాత సంతృప్తి వుండనే వుండదు. సమర్థనలు సంజాయిషీలే మిగులుతాయి.

కాలాన్ని వినియోగించుకోవడంలో ప్రధానమైన వాటికి ఎక్కువ సమయం, చురుకైన సమయం తీసుకోవాలి. దానికి భంగం కలిగించే అంశాలను వ్యక్తులను అనుమతించకూడదు. తమ సమయం విలువే తెలియని వారికి ఇతరుల సమయం విలువ తెలుస్తుందనుకోవడం భ్రమ. నిర్మొహమాటంగానూ మర్యాదగానూ ఇలాంటి వారికి సరైన సమాధానమిచ్చి ఎవరికీ నష్టం లేకుండా చూసుకోవాలి. ఒక పట్టాన వదలకుండా దాడి చేస్తుంటే సూటిగానూ సున్నితంగానూ సాగనంపాలి. మీ ప్రమేయం లేకుండా సమయం సందర్భం చూడకుండా వూడిపడితే మొహమాటపడనవసరం లేదు. ఒకసారి గాక అదే అలవాటుగా మార్చుకున్నవారిని అసలే మన్నించనవసరం లేదు. కుటుంబాలలో గాని కార్యాలయాలలో గాని శిక్షణా రాహిత్యం అలవాటుగా హక్కుగా చేసుకుని దానివల్ల మీ సమయం హరించబోవడాన్ని అనుమతించబోమని స్పష్టంగా చెప్పాలి. కాకపోతే అందులో మన వంతు వరకూ క్రమబద్ధంగా చేసి ఆ పైన ఎవరి మానాన వారిని వదిలేయాల్సిందే.



దగ్గర కూచున్నారు. అయితే గుర్రాలు అమ్మేవారు పావు గంట ఆలస్యంగా వచ్చారు. అప్పటికే ఆయన వెళ్లిపోయారు. మీరు వచ్చే వారం రావలసిందేనని సిబ్బంది చెప్పి పంపించారు. పార్లమెంటులోనూ ఆయన ఇంతే ఠంచనుగా హాజరై చర్చల్లో పాల్గొనేవారట.

❑ మరో అధ్యక్షుడు అబ్రహాం లింకన్ కాలాన్ని జీవితాన్ని కూడా చాలా గౌరవించే వ్యక్తి. నీ జీవితంలో ఎన్ని సంవత్సరాలున్నాయని కాదు, వున్న సంవత్సరాల్లో ఎంత జీవితం వుందనేది ముఖ్యం అని ఆయన సూక్తి.



❑ భారతీయులలో మహాత్మాగాంధీని మించిన సమయాన్ని పాటించే వ్యక్తి మరివుండరేమో. ఆయన ఇంగ్రిశాల్ పాకెట్ వాచి ఒకటి పిన్నీసు పెట్టుకుని ఖద్దరు తాడుతో తన పంచెకు వేలాడతీసుకునేవారు. పదే పదే సమయం చూసుకునేవారు.

తెల్లవారుఝామున 4 గంటలకు లేచే అలవాటున్న గాంధీజీ అన్నీ నిముషాల లెక్కనే చేసేవారు. ఆయన ధర్మకర్త సిద్ధాంతం కాలానికి అన్వయించారు. మనం కాలానికి ధర్మకర్తలమే. దేశం కోసం వినియోగించవలసిన కాలాన్ని మన ఇష్టాను సారం వృథా చేయడానికి లేదనేవారు. గాంధీ విదేశీ వాచి ఉపయోగించడంపై ఎవరో ఎగతాళి చేస్తే తను దేశీయ వస్త్రాన్ని గురించి మాత్రమే చెప్పాను తప్ప అన్నిటికి వర్తింపచేస్తే అది జాత్యహంకారం అవుతుందని వివరణ ఇచ్చారట. రోజుకు కనీసం యాభై వుత్తరాలు రాసే అలవాటున్న గాంధీ 'మీకు ఇంకా రాయలేకపో తున్నాను.. సమయం అయిపోయింది' అంటూ ముగించడం కద్దు. గాడ్సే చేతిలో హతమైన గాంధీజీ వాచిని రక్తసిక్తమైన ఆయన ధోవతితో పాటు మనం ఢిల్లీలోని గాంధీజీ మ్యూజియంలో చూడొచ్చు. అదే నిజానికి ఒక ఆకర్షణ. ఆయన మరణించే సమయానికి అదీ ఆగిపోయింది.

❑ కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య సమయాన్ని చాలా గౌరవించే వ్యక్తి. వేళకు లేవడం వ్యాయామం, పఠనం, చర్చలు అన్నీ క్రమపద్ధతిలో చేసేవారు. విప్లవ పోరాటంలో అడవిలో వున్నప్పుడు కూడా గడియారం, ట్రాన్సిస్టర్‌తో పాటు తన 'మనో గడియారం' అనుసరించి కచ్చితంగా అనుకున్న వేళకు లేచేవారు. మనో గడియారం అన్న మాట ఆయన వాడిందే.

❑ ప్రపంచ ప్రసిద్ధ మల్లయోధుడు మహమ్మదాలీ జీవితానికి మరో విధమైన నిర్వచనం ఇచ్చారు. తన 20వ ఏట, 50వ ఏట కూడా ప్రపంచాన్ని ఒకే విధంగా చూస్తున్నాననే వ్యక్తి ముప్పై ఏళ్లు వృథా చేశాడన్నమాట అన్నది ఆయన మాట.

❑ ప్రపంచానికి ఎన్నో సాంకేతిక అద్భుతాలను ఇచ్చి అర్థంతరంగా నిష్క్రమించిన స్టీవ్ జాబ్స్ జీవితాన్ని సమీక్షించుకోవడంపై మరో మాట చెప్పారు. 'రోజూ నేను అద్దం ముందు నిలబడినప్పుడు ఈ రోజు చేసింది సరైందేనా ఇలాగే చేసి వుండాల్సిందా అని అడుగుతాను. వరుసగా కొన్ని రోజులు కాదు అని సమాధానం వస్తే మారాల్సిన సమయం వచ్చిందని గ్రహిస్తాను' అని.

❑ బిగ్ బి అమితాబ్ బచ్చన్ షూటింగులైనా మీటింగులైనా టైమంటే టైమే. 'నన్ను ఆహ్వానించిన వారు నా కోసం చూసేవారు నిరీక్షించే పరిస్థితి



రాకూడద'ని ఆయన అంటారు. భారతీయ చిత్ర రంగ శిఖరాగ్రంపై వున్నా అందరికన్నా ముందే షూటింగుకు చేరుకునేవారు. ఆలస్యంగా వచ్చిన ఇతరులే ఇబ్బంది పడుతుండేవారట. 'నేను అనేక సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటాను. సమయం వృథా చేసుకుంటే కుదిరే పని కాదు.' అని స్పష్టంగా చెబుతుంటారు. 'నా జీవితం నుంచి నేర్చుకోవలసింది ఏముందని నన్ను అడుగుతుంటారు. అలాంటిదేమీ లేదనే అనుకుంటాను. కాని ఏదైనా తప్పక చెప్పాలంటే మాత్రం సమయపాలన అని చెబుతాను.' అని ఆయన ఒకసారి అన్నారు. ఇంత కచ్చితంగా వుంటారు గనకే ఒకే ఒక్కసారి ఏదో కారణం వల్ల 'భూత్‌నాథ్' చిత్ర వేడుకకు ఆలస్యంగా వస్తే అదే పెద్ద శీర్షిక అయ్యింది.

చాలా విషయాల్లోలాగే సమయం విషయం

లోనూ భారతీయులు ఒక విధమైన తాత్విక ధోరణి అనుసరిస్తారని పరిశీలకులంటారు. నిన్నకూ రేపటికీ కూడా హిందీలో 'కల్' అనే వాడతారు. ఇది కాల్‌కు మరో రూపం మాత్రమే. కాలం ఒక చక్రం లాంటిదని తిరుగుతూనే వుంటుందని భారతీయ విశ్వాసం. అందుకే గంటలు నిముషాల వంటివి ఆట్టే పట్టించుకోరట. సభ పదకొండు గంటలకు అటూ ఇటుగా వుంటుందని అవలీలగా చెప్పేస్తారు. 9.30, 11.45 ఇలా గాక అస్పష్టంగా చెప్పేస్తుంటారు. అరగంట, గంట ఆలస్యమైతే పెద్ద తప్పనుకోరు. ప్రముఖ రచయిత ఆర్‌కె నారాయణ్ దీనిపై ఒక వివరణ ఇచ్చారు. ఇది పెద్ద దేశం గనక రకరకాల తేడాలున్నాయి గనక అనేక ఆటంకాలు ఎదురవుతుంటాయని కాలం నిరంతరాయమైంది గనక నిముషాలలో కొంపలంటుకుపోతాయని ఈ దేశస్తులు అనుకోరని ఆయన వాదన.

మనం మాత్రం ఈ వాదన వినకుండా వుండటమే మంచిది. సమయపాలనలో జాతిపితనే అనుసరించడం మంచిది.

కాలం ఒక ప్రవాహం
కాలం ఒక ప్రభావం
కాలం ఒక ప్రణాళిక
కాలం ఒక ప్రహేళిక
కాలం ఒక సవాలు
కాలం ఒక జవాబు
కాలం ఒక చిత్రం
కాలం ఒక సూత్రం
కాలం ఒక అవరోధం
కాలం ఒక అవకాశం
కాలం ఒక సారథి
కాలం ఒక వారధి

గడిచిపోయిన కాలాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుకోవడం తప్ప ఇప్పుడు చేయగలిగింది వుండదు. తలుపు తట్టిన నూతన సంవత్సరంలో కాలాన్ని పూర్తిగా వినియోగించుకోవడానికి గట్టిగా కృషి చేస్తే నిస్సందేహంగా

**2017 హ్యాపీ న్యూఇయర్..**

**కోషిష్ కరో మేరా యార్** ✦

# ఆక్షన్‌లో అబ్బాయి



కుర్చీలు, ఆఫీస్ ఫర్నీచర్, గృహోపకరణాలతో పాటు కొన్ని ఖరీదైన వస్తువుల్ని ఆక్షన్‌లో కొనేందుకు ఇష్టపడుతుంటారు చాలామంది. విలువైన వస్తువులని ఈ పద్ధతిలో దక్కించుకోవడం పరపతి, హోదాలకి సంబంధించిన విషయం. అయితే ఈ మధ్య రష్యాకి చెందిన ఒక ఆన్‌లైన్ షాపింగ్ సంస్థ పిక్ షాప్ ఏకంగా 21 ఏళ్ల అబ్బాయిని తమ వెబ్‌సైట్‌లో వేలానికి పెట్టడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. సదరు సంస్థ ఇన్ స్టాక్‌లో ఈ అబ్బాయి ఫోటోలని చూసిన వారందరూ పొరపాటుగా అతని ఫోటోని పెట్టారనుకుని యాజమాన్యాన్ని ఆరతీస్తే అది నిజమే నంటూ ధృవీకరించారట. తనకి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు అత్యధిక బిడ్ చేసిన వారికి అతనిపై ఏడాదిపాటు వారంటీని కూడా ప్రకటించింది ఈ సంస్థ. అంతే కాదు సదరు సంస్థ ప్రకటించిన షరతులకులోబడి ఆన్‌లైన్ వేలంలో పాల్గొనేందుకు ధరఖాస్తులని కూడా అందుకుందట. ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారికి అతన్ని పెళ్లిచేసుకునే అవకాశం ఉంది మరి. మ్యారేజ్ బ్యూరో కాకపోయినా ఇలా ఎందుకు చేస్తున్నారంటే .... పిక్ షాప్ స్టోర్‌కి కొన్నాళ్ల క్రితం ఇతగాడు డెలివరీ బాయ్‌గా పనిచేశాడు. సంస్థకి చెందిన సరుకుని సరైన అడ్రసుకి డెలివరీ చేయలేకపోవడంతో పాటు 3లక్షల విలువచేసే ఆ సరుకుని తిరిగి యాజమాన్యానికి అప్పచెప్పటంలోనూ విఫలమయ్యాడు. ఆ మొత్తాన్ని తను తిరిగి చెల్లించలేకపోవడంతో ఇలా ఆన్‌లైన్ ఆక్షన్ విధానాన్ని ఎన్నికోవాల్సి వచ్చిందట. ఐతే ఇదంతా ఒక పబ్లిసిటి స్టంట్‌గా కొట్టిపడేస్తున్నారు చాలామంది.

# సాగర స్నేహం

సరదాగా ఓ కుక్కపిల్లతో, కోడిపిల్లతో చాలామంది దోస్తీ కట్టేస్తుంటారు. జపాన్‌కి చెందిన హిరొయుకిఅరకవ మాత్రం ఏకంగా ఏషియన్ షీప్ షెడ్ అనే ఒక సొరచేపతో దోస్తీ చేస్తున్నాడు. షింటో ప్రాంతంలో తతేయామా బేలో ఉంటుంది షీప్ షెడ్. సాగర వీక్షకులకి గైడ్‌గా పనిచేస్తున్న హిరొయుకి పాతికేళ్ల క్రితం టూరిస్టులతో తతేయామా బేకి వచ్చిన ఇతనికి ఓ బుజ్జి సొరచేప కనిపించింది. దాన్ని ఆప్యాయంగా దగ్గరకు తీయడంతో ఇద్దరి మధ్యా దోస్తీ కుదిరింది. కొంత కాలానికే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. టూరిస్టులతో సాగరం మధ్యకి వెళ్లగానే హిరొయికి రాకని పసిగట్టి తనకి ఎదురెళ్లేదట ఈ సొరచేప. ఒక సారి షీప్ షెడ్ తనకి కనపడక పోవడంతో తెగ కంగారు పడ్డ హిరొయుకి ఒక మెటల్ షీట్‌పై సుత్తితో కొట్టి శబ్దం చేశాడట. ఆ శబ్దాన్ని గ్రహించి షీషెడ్ బైటికి రావడంతో అప్పటి నుంచి తన రాకని తెలియచేయడానికి ఈ పద్ధతినే పాటిచ్చేస్తున్నాడు హిరొయికి. తనతో వచ్చే టూరిస్టులకీ షీప్ షెడ్ తెగ నచ్చేయడంతో దాన్ని చూసేందుకు ఎక్కుమంది వెళ్లేవారట. అలా తతేయామా బే ఒక టూరిస్టు ప్రాంతంగా మారిపోయింది. స్థానికంగా స్క్యూబా డైవింగ్ షాప్‌ని నడుపుతూ స్థిరపడ్డ హిరొయుకి పాతికేళ్ల క్రితం తనకి పరిచయమైన తన బెస్ట్ బడ్డీతో కలసి దిగిన ఫోటోలని ఫేస్‌బుక్‌లో పెట్టి తమ స్నేహాన్ని చాటుతున్నాడు.

వింత లోకం

# మంచు పరీక్ష

ఉత్తర చైనాలోని లిన్‌ఝు ప్రాంతంలో కొన్ని రోజులుగా తీవ్ర చలి పొగమంచులు చోటు చేసుకుంటుండడంతో అధికారులు పాఠశాలలకి కొన్ని రోజులు సెలవు ప్రకటించారు. విద్యార్థులు పూర్తిగా పుస్తకాలని పక్కన పెట్టేయకుండా చాలా పాఠశాలలు ఆన్‌లైన్ బోధనా పద్ధతులని ఉపయోగిస్తున్నాయి. ఇంటి నుండి బైటికి రాకుండా చదువుచెప్పే ఈ ఆలోచనతో తల్లిదండ్రులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అయితే లింగ్వి పట్టణంలో ఈ విషయాలేవి పట్టని ఒక స్కూల్ ప్రిన్స్‌పాల్ ఫెన్గ్ జైషెన్గ్ మాత్రం వణికిస్తున్న చలిలో తమ పాఠశాల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 480 మంది విద్యార్థులకి పరీక్ష నిర్వహించాడు. పొగమంచులో అక్షరాలు కూడా కనిపించని స్థితిలో మోకాళ్లపై నిలిచి ఒక స్టూల్‌పై పరీక్ష రాయాల్సొచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఒకరు ఆ ఫోటోలని విద్యాశాఖాధికారికి పంపడంలో ఈ నిజాలన్నీ బైటపడ్డాయి. పొగమంచులో పరీక్ష నిర్వహించడాన్ని అధికారులు ప్రశ్నించగా అంత తీవ్ర ఉష్ణోగ్రతలేమీ లేవంటూ బుకాయించాడట జైషెన్గ్. 'ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్' అధికారులు సైతం ఇళ్ల నుండి బయటికి రావద్దని సూచించిన రోజే జైషెన్గ్ నాలుగు గంటలు పరీక్షని నిర్వహించినట్టు రుజువవ్వడంతో అన్యాంగు మండల విద్యాశాఖాధికారుల నుండి సస్పెన్షన్ ఆర్డర్‌ని అందుకోవాల్సొచ్చిందతనికి..





వినూత్నం

# 'నేల' చిత్రాలు

**ఎందరో కళాకారుల కుంచె నుండి జాలువారిన ఎన్నో అద్భుతమైన చిత్రాలను చూశాం. కానీ ఓ ఐదుగురు సామాజిక కార్యకర్తలు చిత్రాల్ని గీసిన విధానం ఎంతో వినూత్నంగా ఉంది. వీరి చిత్రాలు పేపరు మీదనో, గోడల మీదనో కాదు.. నేల తల్లి మీద. మట్టికి ప్రాణం పోసే ఈ చిత్ర కళను ల్యాండ్ ఆర్ట్ అంటారు. ఇప్పుడది మన గడ్డపైనా పరుచుకుంది. అంతర్జాతీయ కళాకారులతో కలసి స్థానిక రైతులు చిత్ర సాగు చేశారు. వివిధ ఆకృతులలో విత్తనాలు నాటి అందరి దృషిని ఆకర్షించారు. వీరి ప్రయత్నం దేశంలోనే మొట్టమొదటి ల్యాండ్ ఫెస్టివల్‌ను జరిపే స్థాయికి ఎదిగింది.**

అదొక మారుమూల గ్రామం. నగరానికి ఎంతో దూరంలో విసిరేసినట్టుంటుంది. గతంలో ఆ గ్రామం గురించి బాహ్య ప్రపంచానికి తెలియదు. నేడు అదే దేశ వ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకుంది. మధ్యప్రదేశ్‌లోని చింద్వారాకు 70 కిలోమీటర్లు, మహారాష్ట్రలోని నాగపూర్‌కు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరాడ్‌సింగ్ గ్రామంపై వివిధ రంగాలకు చెందిన

ఐదుగురు సామాజిక కార్యకర్తల దృష్టి పడింది. అక్కడి రైతు కుటుంబాలు వ్యవసాయం వల్ల సరైన ఆదాయం లేక తల్లడిల్లుతున్న విషయాన్ని గుర్తించారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వీరు వినూత్నమైన పంథాను ఎంచుకున్నారు. ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక లాభాలు ఎలా సాధించవచ్చనే ప్రచారాన్ని ఈ రూపంలో చేపట్టారు. ఇందులో కుల మతాలకతీతంగా ఆ ఊరి రైతులను, యువకులను భాగస్వాములను చేశారు. వీరందరూ సహజసిద్ధంగా కాకుండా అందుకు భిన్నంగా ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా భూమిపై వివిధ ఆకృతుల్లో మొక్కలు నాటి బొమ్మలుగా చిత్రీకరించడం ప్రత్యేకత. పూణె రచయిత, నెదర్లాండ్ సైకాలజిస్ట్, నాగపూర్ కొరియోగ్రాఫర్, వర్ధమాన గాయకుడు వీరితో బాటు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. పారడ్‌సింగ్ గ్రామ రైతులు, యువవాలంటీర్లలందరూ కలిసి ఒక ప్రాంతాన్ని ఎంచుకున్నారు. నేలపై సమకాలీన వ్యవసాయ సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ ఏడు అద్భుతమైన నేల చిత్రాల్లో ప్రతిబింబించారు. వీటి కొసం ఏడు వేర్వేరు పొలాల్లో 24,500 చదరపు అడుగుల వ్యవసాయ భూమిని తీసుకొని ఎరుపు, ఆకుపచ్చ కూరగాయ విత్తనాలను నాటారు. అవి అద్భుతమైన చిత్రాల ఆకారంలో పెరిగాయి. వీటి కోసం 3 సంవత్సరాలు కష్టపడ్డారు. గ్రామ్ ధారా చిత్ర ఉత్సవం అనే పేరుతో డిసెంబరు 25 నుండి 31 వరకు దేశంలోనే మొట్టమొదటి ల్యాండ్ ఆర్ట్ ఉత్సవం జరిపారు. ఉత్సవాలను సాదాసీదాగా చేయలేదు. దేశ నలుమూలల నుంచి ఎందరో చిత్రకారులు, శిల్పులు, రైతులు వేలాదిగా పోగైనారు. ఆ ఊరి పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. ఉత్సవాన్ని చిత్రాలు, పాటలు, శిల్పాలు, వంటలలాంటి వినోదాత్మక కార్యక్రమాలతో ప్రారంభించారు.

ఇదొక స్వచ్ఛంద సంస్థ నిర్వహించే కార్యక్రమం అనుకుంటే పొరబడినట్లే. వివిధ విభాగాలకు చెందిన కొంతమంది కళాకారులు, రైతులు, ప్రజలు కలిసి వ్యవసాయంలో సామాజిక మార్పు కోసం చేసే ప్రయత్నం. అన్ని ఉత్సవాలకు భిన్నమైనది. ఈ ఉత్సవం వల్ల సహజసిద్ధమైన ప్రకృతి, జీవితం, నేల, ఆహారం ప్రాధాన్యత తెలిసిందని అంటాడు గ్రామ్ ఆర్ట్ రెసిడెన్సీ కళాకారుడు శ్వేతా బట్వాడ్. ఈ ఉత్సవాలలో మొదటి రోజు మ్యాజిక్ షోలో పాముల గురించి అవగాహనా కార్యక్రమం, రెండో రోజు ఒరిస్సా కళాకారుల చేత గోడ పెయింటింగ్ ప్రదర్శన, సీడ్ పండుగ ప్రారంభోత్సవం, సేంద్రీయ వ్యవసాయం చేయడంలో సిద్ధహస్తులైన ప్రభాకర్ దేవతల్ గ్రూప్ వారిచే వ్యవసాయంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై పాటల కార్యక్రమం జరిగింది. వీరు పాటల ద్వారా పట్టణ రైతు కుటుంబాలను చైతన్యపరిచారు. ఫెయిత్ అవార్డు గ్రహీత అంతర్జాతీయ కళాకారిణి శ్వేతా బట్టడ్ ప్రదర్శన, ప్రగతిశీల సేంద్రీయ రైతుల ప్రదర్శన, ఉత్పత్తుల ప్రదర్శన, రైతుల విజయగాథ

కార్యక్రమాలు జరిగాయి. జుబ్బన్ మ్యూజిక్ గ్రూప్ ఇండీ పాటకచేరిలో నాగపూర్, ముంబాయి, పరాడ్‌సింగ్ సేవాగ్రాం రైతులు, కళాకారులు పాలు పంచుకున్నారు. అద్భుతమైన ఏడు చిత్రాల ద్వారా గ్రామీణ జీవితం, రైతులు ఉపయోగించే మట్టి స్టవ్ తయారు చేసే నైపుణ్యం, పశువుల మేత, రైతులతో పాటు పొలం పనుల గురించి కళ్లకు కట్టినట్టు చూపించారు. నాగపూర్ నుంచి ఎంతోమంది సైక్లిస్టులు ఉత్సవాలు చూడటానికి వచ్చారు. పూణె రచయిత సునందజోషి డైరీలో ల్యాండ్ ఆఫ్ రెసిడెన్సీలో పాల్గొన్న సామాజిక కార్యకర్తలు, కళాకారులు, రైతులందరూ కలిసి మొక్కలను ఎలా పెంచారో వివరించారు. ప్రతి ఏటా నిర్వహించాలనే ఈ ల్యాండ్ ఆర్ట్ ఫెస్టివల్ మరిన్ని ప్రాంతాల్లోనూ జరగాలని ఆశిద్దాం.

**- కుమారి**

# వాస్తవ యా...

నువ్వెలా చూస్తే ప్రపంచం అలా కనిపిస్తుందంటారు. సంతోషమే కళ్లల్లో
దారుణ వాస్తవాల్ని కన్నీటిలా రాల్చేసుకోలేముగా. అలా తమకు నచ్చినది
ప్రపంచ యాత్ర చేసేస్తుంటారు. కొందరికి ఎటెళ్లినా పర్వతలోయల్లో
మరికొందరికి ఊరూరికి రుచులు చూసే భోజనం పాకాన పడాలి.
అద్భుతాలు చూడాలి. సాహసం చేయించే తావులు దొరకాలి. యాత్రా
నెచ్చెలులు.. కొత్తదనం పిపాసులు.. సంస్కృతి విశ్లేషకులు... సంతోషాల
బాటసారులు.. సరదా రెక్కల పక్షులు.. సందేహ జీవులు.. సందేశ దూత
గమ్యం, గమనంలో వైరుధ్యాలెన్నో. కానీ ఈ వాస్తవం యాత్ర అలాంటిది
అడ్డొచ్చే వివక్ష, మలుపు మలుపుకీ చేయూపే అన్యాయం, ఊరి ఊరిలో స్వా
స్పష్టంగా కనిపించేవి. వాటినే డాక్యుమెంట్ చేస్తూ ప్రపంచ యాత్ర
బ్రసెల్స్‌కి చెందిన పాస్కల్ మన్నర్స్.

\- అ...



పాలస్తీనా గోడ

చదువుకునే రోజుల్లో బ్యాక్ ప్యాకర్‌గా కొన్ని దేశాల్ని చుట్టొచ్చాడు పాస్కల్. ఆ అనుభవాలే తనతో ప్రపంచ యాత్ర దారి పట్టించాయి. భారత్, దక్షిణ ఆసియా దిశగా తొలి ప్రయాణం మొదలైంది. అక్కడి నుండి యూరప్, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్య దేశాల దిశగా ఆ యాత్ర కొనసాగింది. ఇదంతా పీడిత జనుల కోసమే. యాసిడ్ దాడులు, జాతి అహంకారం, మత మౌఢ్యం, మూఢ విశ్వాసాలకు బలౌతున్న వారు దారి పొడవునా తనకి తారసపడుతూనే వున్నారు. అనాగరికతతోపాటు నాగరిక సమాజానికి చెందిన ఆ వాస్తవ చిత్రాలన్నీ కళ్లను చెమర్చుతాయి. గగుర్పాటుకి గురిచేస్తాయి. కెమేరాల్లో తను బంధించిన ఆ దయనీయ బతుకు చిత్రాలని బిబిసి, నేషనల్ జియోగ్రఫిక్, ది గార్డియన్, లోన్లీ ప్లానెట్, ది గార్డియన్ వంటి ప్రముఖ మ్యాగజైన్‌లతోపాటు కొన్ని యూరోపియన్ మ్యాగజైన్లలో ముఖచిత్రాలుగా ప్రచురించబడ్డాయి.

## ఢిల్లీ, భోపాల్ ఉదంత పరిణామాలు

**మ**న్నర్స్ యాత్రలో మొదటగా చేరుకున్న దేశం భారత్. దేశ రాజధాని ఢిల్లీలో బసచేయడంతో ఎన్నో విషయాలని తెలుసుకున్నా భోపాల్ గ్యాస్ లీక్ ఉదంతం అనంతర ఘటనలు అతన్ని కలచివేయడంతో అక్కడికి చేరుకున్నాడు. అమెరికాకు చెందిన కార్బైడ్ యూనియన్ రసాయన ఫ్యాక్టరీ నుంచి లీకేజ్ కారణంగా పెద్ద ఎత్తున విషపూరిత వాయువులు వెలువడ్డాయి. 1984 డిసెంబర్ 2న చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోగా దాదాపు 5 లక్షల మంది గాయపడ్డారు. కొన్ని వేల కుటుంబాలని కకావికలం చేసిన ఆ విషవాయువుల ప్రభావం ఇప్పటికీ భోపాల్‌ని అంటిపెట్టుకుంది. 30 ఏళ్ల క్రితం చోటుచేసుకున్న ఈ ప్రమాదం కారణంగా ఐదు లక్షల మందికిపైగా మానసిక రుగ్మతలతో పాటు తీవ్ర మైన వ్యాధులతో సతమతమవుతున్నారు. ప్రతి ఆరుగురిలో ఒకరు అంగవైకల్యం, కాలేయం, గుండె సంబంధిత జబ్బులు, శ్వాసకోస వ్యాధులతో


భోపాల్ బాధితులు


బంగ్లాదేశ్ చర్మకారులు

బాధపడుతున్నారు. కొన్ని ఎన్‌జిఒలు స్వచ్ఛంద సంస్థలు వీరి జీవితాల్లో మార్పుకి కృషిచేస్తున్నా పెద్ద సంఖ్యలో పేరుకుపోయిన రసాయన వ్యర్థాలు నేటి తరాన్నీ బలి తీసుకుంటున్నాయి. భోపాల్‌లో ఏ ఒక్కరిని కదిలించినా ఇలాంటి హృదయ విదారక కథలు బయటపడతాయి. కార్బైడ్ యూనియన్ దుష్ప్రభావ ఛాయలు ఇంకా తొలగిపోకముందే ఇక్కడి ప్రజలు మరో పెను ప్రమాదాన్ని చవిచూడబోతున్న వాస్తవాలు తన యాత్ర ద్వారా బయటపడ్డాయి. ఢిల్లీతో పాటు మరిన్ని నగరాల్లో ఎంతో మంది యుక్త వయసు మహిళలు యాసిడ్ దాడులకి బలయ్యారు. మహిళని అందవిహీనంగా మార్చడం ద్వారా వారి గుర్తింపు, ఉనికి నాశనం అవుతుందనీ వారు చీకటిలోకి నెట్టివేయబడతారనే విషయాన్ని రుజువుచేస్తూ గతానికి దూరంగా స్వశక్తితో జీవితాన్ని గడుపుతున్న వారి ఫోటోలు, జీవిత గాథలు మరికొంత మంది బాధితుల జీవితాల్లో మార్పుకు దోహదపడుతున్నాయి. 2013లో ఢిల్లీలో స్టాప్ యాసిడ్ ఎటాక్స్ ర్యాలిలో పాల్గొని మహిళల్లో మరింత ధైర్యాన్ని నూరి పోసేందుకు ప్రయత్నించాడు.

## బంగ్లాదేశ్ హజారీ భాగ్

**బాం**గ్లాదేశ్ రాజధాని ఢాకాలో పేరొందిన ప్రాంతం హజారీ భాగ్. హజారీ భాగ్ అంటే వేల పుష్పాల వనం అని అర్థం. అందుకు భిన్నంగా ఇక్కడ మురికివాడలు, బానిస బ్రతుకులే అధికంగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్య నగరాల్లో ఢాకా మొదటి స్థానంలో ఉందంటే ఇక్కడ పరిస్థితులు ఎలాంటివో అర్థంచేసుకోవచ్చు. వీటితో పాటు మన ఊహకి అందని నిజాలని తన చిత్రాల ద్వారా వెలుగులోకి తెచ్చాడు పాస్కల్. హజారీ భాగ్‌లోనే 95 శాతం మంది తోళ్ల శుద్ధి కర్మాగారాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. చైనా, దక్షిణ కొరియా, జపాన్ ఇటలీ జర్మనీ, స్పెయిన్, అమెరికాకు 80 శాతం తోళ్ల ఎగుమతులు ఇక్కడి నుండే కొనసాగుతుంటాయి. క్రోసుల ధూరం వెళ్లినా పచ్చదనం కానరాదు. సోడియం మెటా బైసల్ఫేట్, అమ్మోనియం క్లోరైడ్‌లు కలిసే అత్యంత కలుషిత పరిసరాల్లో రోజుకు 12-14 పనిగంటల్లో మగ్గుతుండే వీరి రోజు కూలీ

మాత్రం రూ.140 కంటే తక్కువ
ఉంటుంది. పర్యావరణ కాలుష్యం
నివాసితులు క్యాన్సర్, చర్మవ్యాధు
సమస్యలు, అతిసారంతో తీవ్ర అ
అగ్రరాజ్యాల వత్తిడి కారణంగా వ
పర్యావరణ పరిర క్షణ చట్టాలని
ఇక్కడి ప్రభు త్వాలు విఫలమయ
భవిష్య త్తు పూర్తి అస్పష్టత, అభ
ఉంది.

## కుర్దిష్‌ల ఉనికి

**ట**ర్కీలోని ఉత్తర కుర్దిస్తాన్
ఉంది హసాన్‌కీ. తొమ్మిదికి పైగా
మార్పులు చోటుచేసుకున్న ఈ
5000 సంవత్సరాలనాటి నివాస
పురాతన శిథిలాలు, పటిష్టమైన
లతోపాటు మతపరమైన నమ్మకా
వున్నాయి. టైగ్రిస్ నదికి 100 మీ
తేనె రంగుని పోలుండే ఈ నిర్మా
మనసు దోచుకుంటాయి. 1980
(ఎసిరియన్స్) ఎక్కువ శాతం కుర్
పర్యాటక ప్రాంతంలో ఇటీవల
చేపట్టింది టర్కీ ప్రభుత్వం. ఈ
బ్యాట్‌మాన్ ప్రావిన్స్‌లో 50వేల
నుండి బలవంతంగా తరలించబ


హసాంకీ

త్ర


మొయినాక్ ప్రాంతం

**లికించేసుకోడానికి**
**ోచినది చూస్తూనే**
**ాసు పడిపోవాలి.**
**భ్రమంలో పడేసే**
**ద్దేశాలెన్నో ప్రకృతి**
**క్షకులు.. ఎరుకలేని**
**. యాత్రికులెందరో..**
**ాడు. అడుగడుగునా**
**ిరించే అసమానత్వం**
**ాగిస్తున్నాడు**

**పల్లి శర్వాణి**

మహిళలకూలీ వందలోపే
కారణంగా హజారీబాగ్
ు, విషజ్వరాలు, శ్వాసకోశ
స్థ లకి గురవుతున్నా
ారి ఆరోగ్య రక్షణ,
ామలు చేయడంలో
ాయి. అక్కడి వారి
తల మధ్య

ాంతంలో
నాగరిక
ంతంలో
గుహలు,
ోట నిర్మాణా
ు ముడిపడి
టర్ల ఎత్తుతో
ాలన్నీ పర్యాటకుల
వరకు సిరియా
షలు నివసించే ప్రాంతం. ఈ
ీసు డ్యామ్ నిర్మా ణాన్ని
ర్మాణం కోసం హసాన్‌కీ లోని
ందికి పైగా ప్రజలు అక్కడి
ారు. కుర్దిష్‌లను పూర్తిగా



అక్కడి నుండి పంపించివేయడానికే ప్రభుత్వం ఇలాంటి పనులు చేపట్టిందనేది వారి వాదన. డ్యామ్ నిర్మాణం పూర్తయితే కుర్దిష్‌లు తమ ఉనికిని పోగొట్టుకునే ప్రమాదంతో పాటు హసాస్ కీ తన చారిత్రక గొప్పదనాన్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది.


పాస్కల్ మన్నర్స్

## ఓ ఎడారి నగరం

**ప**శ్చిమ ఉజ్బెకిస్థాన్‌లోని ఒక స్వయం ప్రతిపత్తి గణతంత్ర రాజ్యం కరాకాల్పస్తాన్‌లోని ఎడారుల్లో అతి పురాతన నగరంగా రూపుదిద్దుకుంది మొయినాక్. సముద్రతీర ప్రాంతం కావడంతో అభివృద్ధి చెందుతున్న మత్స్యకార సంఘాలకి కేంద్రంగా, ఉజ్బెకిస్తాన్‌లోని ఏకైక పోర్టు నగరంగా పేరు గడించింది మొయినాక్. ప్రస్తుతం అలాంటి సంతోషాలేమీ అక్కడ కనిపించవు.. 1980 తర్వాత అక్కడి అరల్ సముద్రంలో చోటుచేసుకున్న తీవ్ర పరిణామాల కారణంగా మత్స్యకారులు గత వైభవానికి దూరమయ్యారు. సముద్ర తీరానికి 100కిలోమీటర్ల దూరంలో పశుపోషణ, పత్తి పంటపై ఆధారపడి దుర్భరజీవితాన్ని గడుపుతున్నారు. వేసవి, చలికాలాల్లో 50డిగ్రీల, మైనస్ 40 అత్యల్ప ఉష్ణోగ్రతలు ఇక్కడ నమోదవుతాయి. వాతావరణ మార్పులు, నిరుద్యోగం, వ్యాధులు తీవ్రత అన్నీ ఎక్కువే. ఒకప్పుడు మత్సకారులకి, చేపల ఎగుమతులకి కేంద్ర స్థానంగా గొప్ప చెరిత్ర ఉన్న మొయాంక్‌లోని చాలా ప్రాంతాల్లో తుప్పు పట్టిన నావలు, కర్మాగారాల అవశేషాలే కనిపిస్తాయి. ప్రపంచానికి దూరంగా నిర్జీవంగా మారుతున్న మొయాంక్‌లో ప్రస్తుతం నిశ్శబ్ద ఛాయలు అలుముకున్నాయి. 2010 డిసెంబర్ నెలలో ఆక్రమిత పాలస్తీనా భూభాగంలోని రమల్లా, హెబ్రోన్, బెత్లెహంలతోపాటు ఎయిడా, దెయిషె శరణార్థి శిబిరాలని సందర్శించాడు మన్నర్స్. పాలస్తీనా భూభాగం నుండి ఇస్రాయేల్‌ని వేరుచేస్తూ ఇస్రాయేల్ ప్రభుత్వం ఒక పెద్ద గోడని నిర్మించింది. అరాఫత్ ఎవెన్యూ వరకూ గృహాల మధ్య విస్తరించివుండే ఈ నిర్మాణం ఒక పెద్ద జైలుని తలపిస్తుంది. దక్షిణ బెత్లేహామ్‌లో 1949 నిర్మించిన పాలస్తీనా శరణార్థి శిబిరం దెయిషె లో 10వేలమందికి పైగా శరణార్థులున్న ఈ శిబిరానికి చేరుకు న్నాడు. ఇస్రాయేల్, పాలస్తీనా మధ్య నిరంతరం రగులుకునే మతవైష మ్యాల కారణంగా శరణార్థులుగా మారిన వారిలో 70శాతం మంది నిరుద్యోగులున్నారు. ఇస్రాయేల్ పోలీసు బెదిరింపులతోపాటు వీరు పనికోసం బెత్లెహం తనిఖీ కేంద్రం వద్ద గుర్తింపు పొందాల్సి ఉంటుంది. తెల్లవారు ఝాము నుండే వందలాది మంది ఓపికగా క్యూలో నిలబడతారు. ఇనుప కేస్‌లలో గంటల తరబడి పనిహక్కుని పొందడానికి ఎదురు చూసే వారిలో అతి తక్కువ మందికి మాత్రమే పని దొరుకుతుంది. వీళ్లు 10 నుంచి 16 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. సొంతవారికి దూరంగా, తమ సొంత గుర్తింపుని కూడా కోల్పోయి దయనీ యస్థితిలో వేలాదిమంది శరణార్థి శిబిరాల్లో తలదాచుకుం టున్నారు. ఈ వాస్తవాలన్నింటినీ జాగ్రత్తగా డాక్యుమెంట్ చేస్తూ, తను తీసే చిత్రాల ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తున్నాడు పాస్కల్.

## అంతగా పట్టని...

పెయింటింగ్‌లో ఆరితేరిన పాస్కల్ మన్నర్స్‌కి ప్రయాణమంటే చాలా ఇష్టం. లిబ్రె ది బ్రుక్‌సెల్స్‌లో లా డిగ్రీ పూర్తిచేస్తున్న సమయంలో బెల్జియం శరణార్థులకి సాయపడేందుకు ఒక కళాకారుడిగా తన తొలి యాత్రని ప్రారంభించాడు. ఫోటోగ్రఫీపై పట్టు సాధించాడు. పీడితుల కోసం తను వేసిన తొలి అడుగులు వివిధ దేశాల్లో దుర్భర జీవనం గడుపుతున్న ప్రజల గురించి తెలుసుకునేందుకు దోహద పడ్డాయి. ఈ ప్రపంచానికి, ప్రభుత్వాలకి అంతగా పట్టని కొన్ని చేదు నిజాలని వెలికితీయడంలో 15 సంవత్సరాలుగా తన యాత్ర కొనసాగిస్తున్నాడు పాస్కల్.

కవిత్వం

# అన్నం ముద్దే అతని ఆయుధం



ఆ చేతులకు నాట్లేయడమే తెలుసు
ఆ కళ్లకు నిజాయితీ మాత్రమే తెలుసు
ఆ మనసుకు భూమి విలువ తెలుసు
ఆ నోటికి అన్నం విలువ తెలుసు
నాగలి పట్టిన సైనికుడతడు
ఎడ్లను నడిపే శ్రామికుడతడు
అతని పాదస్పర్శకు భూమితల్లి పులకిస్తుంది
అతను కట్టే పాటకు ఆమె నవ్వుల మాగాణై పండుతుంది
పచ్చని పంటే అతని శ్రమకు సాక్షి
ఆ మట్టినే మేద్దామనుకుంటే
ఆ శక్తినే శాసించాలనుకుంటే
కాలానికీ తెలుసు కబళించడం
అతని చేతులకే తెలుసు నాగలి పట్టడం
అన్నంముద్దే అతని ఆయుధం
ఆ ఆయుధమే ఎదురుతిరిగితే
మనమంతా గడ్డిపోచలమే
ముద్ద దొరకని ఒట్టి గిన్నెలమే...

- అమూల్యా చందు కప్పగంతు
9059824800

# వయస్తుతి

జ్ఞాపకాలు రాలిపోతుంటే,
నెలవంకలు నెత్తినెక్కుతున్నాయి!
అనుభవాలు అల్లుకుంటుంటే,
నడినెత్తిన జీవన ప్రతిబింబం మెరుస్తుంది!
ముడతలను ఎన్ని మడతలు పెట్టినా,
మనసు చాటున వయసెప్పుడూ గుర్తే!
యవ్వన గర్వం మూణ్ణాళ్ళ ముచ్చట,
మలినాళ్ళ గౌరవం కడదాకా వెంటే!
వయసు చేసే పనిని మనసు హెచ్చరిస్తుంది,
మనసు చేసే అల్లరిని వయసు నిలువరిస్తుంది!
తనువుకు వయసున్నా, మనసుకు వయసు సున్న
ఎదిగే వయసు ఆరాటపడుతుంది చిగురాకులా,
ఎదిగిన వయసు ఒదుగుతుంది మహామానులా!
రంగుల ప్రపంచంలో రంగులద్దితేనే అందం,
స్వచ్ఛత కన్నా ముసుగే మురిపించు లోకం!
నెరిసిన జుట్టూ మాసిన గడ్డం చూపకోయ్ ఏనాడూ
అబద్ధమే అందంగా ఉందునోయ్ ఎన్నడూ!
వయసు తగ్గించే మంత్రం చిరునవ్వే
మనసు మురిపించే మంత్రం స్నేహమే!

- పుట్టి గిరిధర్
9491493170

# ఆపద్ధర్మం

వేదన బరువై
కాలిన అగ్గిపుల్ల తల్లో
మిగిలిన చీకటిలా మెరుస్తోంది
ఎటు వెళ్ళాల్లో తెలీని
మబ్బుముక్కలు తెల్లమొహాలేస్తున్నై
చెప్పాపెట్టకుండా
దిగులు చెట్టు గుబురైంది
అంతు చిక్కని ఒకే ప్రశ్న
ఆకాశమంతై పరచుకుంది
బంధాల్ని ఒలికిపోకుండా
పట్టుకునే ఒడుపు లేకే
మనుడగ ఆపద్ధర్మం అవుతోంది

- కళ్యాణదుర్గం స్వర్ణలత
9848626114

# ఇలా చూపించాడు

తెలుసా



- అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించిన ఫ్రెంచ్ విద్యావేత్త, ఆవిష్కర్త లూయీ బ్రెయిలీ జ్ఞాపకార్థం జనవరి 4న ఆయన పుట్టిన రోజుని ఓ దినోత్సవంగా ప్రపంచం జరుపుకుంటోంది.
- లూయీ బ్రెయిలీ 1809లో జన్మించాడు. బ్రెయిలీ చనిపోయే నాటికి అతని వయస్సు 43 సంవత్సరాలు. తండ్రి మోనిక్ బ్రెయిలీ, తల్లి సైమన్ రెనె బ్రెయిలీ.




- లూయీ బ్రెయిలీ పుట్టుకతోనే అంధుడు కాదు.
- బ్రెయిలీకి మూడేళ్లపుడు తన తండ్రి చెప్పులు తయారు చేసే దుకాణం దగ్గరికి ఆడుకోడానికి వెళ్లాడు. అక్కడున్న చెప్పులు కుట్టే సాధనాన్ని తీసుకుని ఆడుతుండగా కన్నుకు తగిలింది. ఆ ప్రమాదంలో బ్రెయిలీకి ఒక కన్ను దెబ్బతిన్నది. క్రమేణ రెండో కన్నుకు ఇన్‌ఫెక్షన్ వ్యాపించి 4 వ ఏట పూర్తిగా గుడ్డివాడయ్యాడు.
- ప్రమాదం తర్వాత ప్యారిస్‌లో వాలెంటైన్ హ్యూ అంధుల పాఠశాలలో చేర్పిస్తే ఎంతో ప్రతిభా సామర్థ్యాలు ఉన్న రాణించాడు బ్రెయిలీ. అప్పటికే అమలులో ఉన్న 'లైన్ టైపు' పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే ప్రొఫెసరుగా నియమింపబడ్డాడు.
- పగలంతా విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే ప్రత్యేక లిపి తయారీకై ఎంతగానో కృషి చేశాడు.

- బ్రెయిలీ లిపికి ఒక ప్రత్యేకమైన భాష లేదు. ఏ భాషైనా ఉపయోగించడానికి వీలుగా ప్రత్యేకమైన వర్ణమాల ఉంది.
- అప్పటి వరకున్న ప్రింటింగ్ విధానం ఎక్కువగా స్పర్శపై ఆధారపడాలనే ఉద్దేశంతో అక్షరాలు నున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా ఉండాలని భావించాడు.
- బ్రెయిలీ లిపిని 'ప్రమాద గుర్తుల'కు కూడా వాడుతున్నారు. టర్నకేటెడ్ డోమ్స్ అని పిలిచే ఈ సంజ్ఞల ద్వారా నడిచేపుడు అంధులు ప్రమాద సంకేతాలను పాద స్పర్శ ద్వారా తెలుసుకోవచ్చు.

- 1821లో నెపోలియన్ ఆర్మీలో చార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతోనున్న సంకేత లిపిని తయారు చేశాడు.
- చార్లెస్ లిపి గురించి తెలుసుకుని బ్రెయిలీ ఆయనను కలిశాడు. అప్పుడు బ్రెయిలీ వయస్సు 10 సంవత్సరాలే. తర్వాత కొన్ని రోజులకు 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించాడు.

- 1829లో బ్రెయిలీలో రాసే విధానాన్ని ప్రామాణిక వర్ణమాలతో ప్రచురించారు.
- లిపి కోసం నిరంతర శ్రమ పడినందున 1851లో క్షయ వ్యాధి వచ్చి 1852 జనవరి 6న చనిపోయాడు.
- ఒక్కో గడిలో చెరో మూడు చుక్కలు కలిగిన రెండు నిలువు వరసలుంటాయి. సాధారణ బ్రెయిలీ పేజీ 11 X 11 అంగుళాలుంటుంది. లైనుకు 40-42 గళ్లుంటాయి. మొత్తం 25 లైనులు పేజీలో ఉంటాయి.

- ప్రసిద్ధ నవలలు, విద్యాపరమైన పుస్తకాలు, స్వీట్ మ్యూజిక్ (కాగితంపై రాసే మ్యూజిక్)ను బ్రెయిలీ లిపి ద్వారా అచ్చులోకి తెస్తున్నారు.
- యూకె మందులపై ఉండే లేబుల్ పేర్లు బ్రెయిలీ లిపిలో ఉండటం చట్టపరంగా అవసరమని పేర్కొంది.
- ఆ తర్వాత కాలంలో అంధుల కోసం పారదస్ అనే అంధుడైన సంగీతజ్ఞుడు, అతని మిత్రుడు హెయిలీ కలిసి పేపరు మీద ఎత్తుగా ప్రింటు చేసే విధానం రూపొందించారు.
- బ్రెయిలీ భాషను ఆరు చుక్కల గడులతో రూపొందించాడు. ఇవి 64 అమరికల్ని కలిగి ఉంటాయి. అందుకే ఏ భాషకైనా తేలిగ్గా వాడుకోవచ్చు. యూనివర్సల్ కోడ్‌గా కూడా పరిగణిస్తారు.

# అన్వేషణ

- కొలకలూరి మధుజ్యోతి

9441923172

అమ్మ చూపుకై అన్వేషణ... హైదరాబాద్ అంటే నాకు ఇష్టం... అమ్మను, తన గర్భాన దాచుకొందని హైదరాబాద్ అంటే ఇష్టం. ఇప్పుడు అమ్మ చూపును చూడగలననే ఆశతో, హైదరాబాద్ అంటే ఇష్టం పెరిగిపోయింది. అమ్మ నన్ను చూడకపోతుందా.. గుర్తించక పోతుందా...? అని వెతుకులాట.

○○○

ఆసుపత్రిలో అమ్మకు వెంటిలేటర్‌ను నా కంటి ముందే తీసేశారు. అంత సేపూ శ్వాస తీసుకుంటున్నట్టే అనిపించిన అమ్మ అది తీయగానే ఇక కదలలేదు. ఏది వాస్తవం.....? మనస్సులో కదలాడే అమ్మా..! బెడ్ మీద కదలికలేని అమ్మా?

ఐసియులో అమ్మ చుట్టూ ఏదేదో జరుతూ ఉంది. ఏమీ అర్థంకాని స్థితి మాది. ఏదో స్తబ్దత. ఏదో నిర్లిప్తత ఘనీభవించిన దు:ఖపు భారంతో గుండె. మసక కళ్ళు.. చెమ్మ.. కన్నీరు... ఏదీ ఇతిమిద్ధంగా చెప్పలేని ఒకానొక అయోమయ స్థితి.

'ఐ ఇన్‌స్టిట్యూట్' వాళ్ళు వచ్చారు. 'మీలో ఒకరు దగ్గర ఉండండి' నర్సు వచ్చి చెప్పింది. నెమ్మదిగా దు:ఖపు అనుభవాన్ని ఏ మాత్రం ఛిద్రం చేయటం ఇష్టం లేనిదానిలా.. మా మానసిక స్థితి తెల్సిన దానిలా.. లో గొంతుకతో మార్దవంగా చెప్పింది. నిశ్శబ్దంలో ఎవరి హృదయ ఘోష వాళ్ళు వింటూ ఉన్న అన్నయ్య, వదిన, నేను, నాన్న ఆమెను చూశాం.

ఆమె చెప్పింది చెవికి, అక్కడి నుంచి బుద్ధికి చేరాక... రెట్టించకుండా మమ్మల్నే చూస్తున్న ఆమె వైపు అడుగేశా 'నేను వస్తా.....' చెప్పాను. 'చూడగలవా తల్లీ......!' నాన్న జాలి స్వరంతో అడిగాడు.

'ఊ......' అంటూ నర్సు వెంట వెళ్ళా. అసలు అమ్మ కళ్ళను దానం చేసిందని అప్పటి వరకూ తెలియదు. ఆ దు:ఖంలోనూ అమ్మ చేసిన మంచి పనికి సంతోషం కలిగింది. ఐసియులోకి అమ్మ దగ్గరకు వెళ్ళాను. అంతసేపూ అద్దాల తలుపులలో నుంచి మాత్రమే అమ్మను చూశాను. దగ్గరగా చూస్తుంటే అమ్మ ఎంత ప్రశాంతంగానో ఉంది. డాక్టర్లు పొరబడ్డారేమోనని అనుమానమూ వచ్చింది. తల దగ్గర నిల్చుని అమ్మ నుదురు సవరిస్తూ ఉన్నా. ప్రశాంతమైన ముఖం. లేత చిరునవ్వు పెదవులపై. వాళ్ళు వచ్చారు. అమ్మ కన్ను తెరిచారు. చిన్నపాటి శస్త్రచికిత్సలా, అమ్మ కనుపాపను గుండ్రంగా భద్రంగా తీసుకున్నారు. అమ్మ కంటి ఆకృతి చెడకుండా, కనుపాపను తీసుకొని గాజు కంటిని అమర్చారు. రెండో కంటిపాపనూ అలాగే భద్రపరిచారు. ఇంత సుకుమారంగా ఇంత కళాత్మకంగా శస్త్ర చికిత్స చేస్తారని, చేయొచ్చని అప్పుడే తెల్సింది. అమ్మలో ఓ భాగం వాళ్ళు తీసుకెళ్తున్నారు.

వాళ్ళని అడిగాను 'ఎవరికి అమరుస్తారో చెప్తారా...?!' అని. దాని వెనుక ఎన్ని న్యాయ నైతిక మానవీయ విలువలు సమస్యలుంటాయో అనూహ్యం. 'చెప్పమండి..! రహస్యంగా ఉంచుతాం' మంద్ర స్వరంతో తమ పని తాము చేసుకుంటూ చెప్పారు. అలా నా కంటి ముందు ఐ ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్ళిన అమ్మ చూపు మరెవరికో కంటిపాపై జీవితాన్ని వెలిగించి ఉంటుంది. ఆ వ్యక్తి ఎవరై ఉంటారు..? ఆమ్మ చూపుతో లోకాన్ని చూస్తున్న వ్యక్తి... నన్ను చూసే అవకాశం ఉందా! కనుసన్నలలో కనుపాపలలో మమ్మల్ని దాచుకొన్న అమ్మ చూపు... నన్ను, మమ్మల్ని, కనీసం నాన్నను గుర్తిస్తుందా...?! గుర్తిస్తుందని ఆశ. గుర్తించాలని కోరిక.

○○○

ఈ మధ్య హైదరాబాదు వెళితే, అందరినీ, కళ్ళలోకి గుచ్చి గుచ్చి చూస్తుంటాను అమ్మ చూపు కోసం. అమ్మ కళ్ళు తెలిసిన నేను అమ్మ కనుపాపల విషయంలో ధైర్యంగా తెలుసని చెప్పలేను. లేత నలుపు వర్ణంతో మాత్రమే కనుపాపలు నా కంటి ముందుకు వస్తున్నాయి. మరిన్ని విశిష్టతలు కనుపాపలకు ఉంటాయా?! అమ్మ కళ్ళలోకి చూపు చొప్పించి మాట్లాడిన సందర్భాలు ఎంత తవ్వుకొన్నా, ఎంత తరచి చూచినా.....ఊహూ....! గుర్తించలేని నా అశక్తత అసహాయత నుంచి అందరినీ చూస్తున్నా.. లోతుగా చూస్తున్నా...

ఒక ఆశ నేను గుర్తించగలనేమోనని. అమ్మ చూపే ఎదుట ఉంటే.... కొత్త వ్యక్తిలో నిక్షిప్తమైన అమ్మ చూపును.. నిద్దురలో సుషుప్తిలో నిద్రాణంగా ఉన్న మా జ్ఞాపకాలను.. నా చూపు తట్టి లేపుతుందని రెండో ఆశ.

నా చూపులకు హైదరాబాదు వాసులు అనిష్టంగా కదిలిపోయినట్టే మీరు అనుకొంటున్నారుగా...! ఇదొక వెర్రితనంలా అనిపిస్తుంది... నిజమే. అమ్మ చూపు హైదరాబాదులో ఉందో మరే ఇతర ప్రాంతానికైనా వలస పోయిందో...! ఊరు రాష్ట్రం దేశం ఖండాలను కూడా దాటి ఏ వ్యక్తికో జీవితాన్ని ఇచ్చి ఉండొచ్చు.

కాని ఎందుకో అమ్మ చూపు మా చుట్టే ఉంటుందని ఆశ. అందుకే ఇలా.....! ఒకోసారి ఇది అంతా పిచ్చి అని నాకు అనిపిస్తుంది.

అమ్మ చూపు తీసుకున్న వ్యక్తి.. వీరిద్దరివి రెండు రకాల జీవితాల నేపథ్యాలు. అమ్మ చూపులో నిక్షిప్తమైన జ్ఞాపకాలు, నిత్య చైతన్యంతో ఉన్న ఆ వ్యక్తి మెదడు స్వీకరిస్తుందా? అంగీకరిస్తుందా..? ఈ రెంటి మధ్య సంఘర్షణ ఉండదా...? ఇది అభివృద్ధి చెందుతూ ఉన్న సైన్సే చెప్పాలి.

శరీరంలో మెదడే కాదు కళ్ళూ గుండె వంటి మిగిలిన అవయవాలూ ఆలోచిస్తాయి, స్పందిస్తాయి, జ్ఞాపకాలను భద్రపరుచుకొంటాయి అని వ్యాసం చదివినప్పుడు... వశం కాని, అదుపు చేయలేని, మాటల్లో ఇమడ్చలేని భావావేశపు ఉత్సాహంతో ఊగిపోయాను. ఈ లోకంలో అమ్మ చూపు ఉంది. అందులో మేం ఉన్నాం. అమ్మ మమ్మల్ని గుర్తిస్తుంది. అమ్మ చూపు ఆలింగనానికై నేను అన్వేషిస్తూ ఉన్నాను.

**నాకు హైదరాబాద్ అంటే.........అమ్మ చూపు కోసం.....అన్వేషణే.**



# రోగం కుదిరింది


**మూలం : యశ్ పాల్**
**(1903-1976)**

**అనువాదం : ఆర్. శాంతసుందరి**
**9490933043**


ఉత్తరప్రదేశ్ సంస్థానాల్లో మొహానా సంస్థానానికి బాగా పేరుంది.

సంస్థానం పేరు ప్రతిష్టలలాగే అక్కడి మహారాజు వ్యాధిని గురించి కూడా అందరూ విశేషంగా చెప్పుకుంటారు - జిల్లా న్యాయస్థానంలో, మేజిస్ట్రేట్ ఆఫీసులో, చివరికి లక్నోలో గవర్నమెంటు హౌస్‌లో కూడా ఆయన అనారోగ్యం గురించి మాట్లాడుకుంటూ ఉంటారు. యుద్ధం వచ్చినప్పుడు గవర్నర్ దగ్గర నుంచి ధనసహాయం చెయ్యమని రాజుగారికి ఉత్తరం వచ్చింది. రాజుగారి తరఫున సెక్రెటరీ పాతికవేలు చందా పంపుతూ, ఆయన అనారోగ్యంగా ఉండటం వల్ల గవర్నమెంట్‌కి ఇంతకన్నా ఎక్కువ సాయం చెయ్యలేకపోతున్నారని జవాబు రాశాడు.

గవర్నర్ సెక్రెటరీ, వారు పంపిన డబ్బుకి ధన్యవాదాలు తెలుపుతూ.. ఆయన అనారోగ్యంగా ఉన్నందుకు విచారమూ సానుభూతీ ప్రకటిస్తున్నామని, గవర్నర్ తరఫున ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరాన్ని అద్దం ఉన్న ఫ్రేములో బిగించి, రాజుగారి డ్రాయింగ్ రూమ్‌లో తగిలించారు.

అలాగే మహాత్మా గాంధీ స్వయంగా రాసిన ఒక పోస్ట్ కార్డునీ, మదన్ మోహన్ మాలవ్యా రాసిన ఒక ఉత్తరాన్నీ, రాజుగారి ఆరోగ్యం గురించి విచారించేందుకు వచ్చిన వారందరికీ చూపించేవాళ్ళు.

రాజుగారికి వచ్చింది మామూలు జనాలకి వచ్చే వ్యాధి లాంటిది కాదు. దేశ దేశాల నుంచి వచ్చిన పెద్ద పెద్ద డాక్టర్లకి కూడా ఆయన రోగమేమిటో అంతుపట్టలేదు. వైద్యరంగంలో ఇంతవరకూ ఎవరూ కనీ వినీ ఎరగని రోగమని అనుకున్నారు వాళ్ళు. ఇది సామాన్యులు భరించగల రోగం కాదు, రాచవ్యాధి అని తేల్చారు.

రాజుగారు ప్రతి ఏడాదీ వేసవిలో మసూరీలో ఉన్న తన బంగళాకి వెళ్ళిపోతారు. అక్కడ వారి సొంత రిక్షాలుంటాయి. రిక్షా తోలేవాళ్ళకి నీలం రంగు యూనిఫార్మాలూ, వాటి మీద మొహానా సంస్థానం పేరున్న మెరిసే ఇత్తడి బిళ్ళలూ ఉంటాయి. రాజుగారు ఎప్పుడు బైటికి వెళ్ళవలసి వచ్చినా ఆయన రిక్షాని లాగేందుకు నలుగురు కూలీలూ, మధ్యలో భుజాలు మార్చుకునేందుకు మరో నలుగురు కూలీలూ వెంట ఉంటారు. ఆయన ప్రైవేట్ డాక్టర్ గుర్రం మీద ఆయన వెంటే వెళ్తాడు.

సెప్టెంబర్‌లో ఆయన కొండ దిగి తన సంస్థానానికో, లక్నోలోని బంగళాకో వెనక్కి వచ్చే ముందు మసూరీలో ఎందరో డాక్టర్లు గుమిగూడతారు. మసూరీలోని పెద్ద పెద్ద హోటళ్ళలో మూడు రోజులు వాళ్ళు ఉండేందుకు గదులు కేటాయించబడతాయి. మూడు నాలుగు బంగళాలు కూడా అద్దెకి తీసుకుంటారు. డాక్టర్ల కోసం ప్రత్యేకంగా రిక్షాలూ, గుర్రాలూ సిద్ధం చేస్తారు. మామూలు జనానికి హోటళ్లలో గదులు కాని, ఎక్కడికైనా వెళ్ళేందుకు వాహనాలు కాని దొరకవు. మొహానా రాజుగారిని చూసేందుకు పెద్ద పెద్ద డాక్టర్లు వస్తున్నారన్న వార్త ఊరంతా వ్యాపిస్తుంది.

ఈ డాక్టర్లందరినీ పిలిపించేది - రాజుగారి శరీరాన్ని పరీక్షించి వ్యాధి ఏమిటో నిర్ధారించేందుకే. ఒక్కొక్కరే డాక్టర్లందరూ అయన్ని పరీక్షించిన తరవాత, ఆయనకి ఎలాంటి చికిత్స చెయ్యాలో నిర్ణయించేందుకు అందరూ సమావేశమై, చర్చించుకుని ఆయన రోగ లక్షణాలని ఒక బులెటిన్ రూపంలో ప్రచురిస్తారు. డాక్టర్లందరూ ఫీజు తీసుకుని, ప్రయాణానికి అయిన ఖర్చులు కూడా వసూలు చేసుకుని, రాజుగారి ఆతిథ్యం పొంది వెనక్కి వెళ్ళిపోతారు కానీ, రాజుగారి

ఆరోగ్యంలో మాత్రం ఎటువంటి మార్పూ ఉండదు. వ్యాధి తగ్గదు. ఆయన తలనొప్పి, గుండె నొప్పి, మోకాళ్ళ నొప్పుల వల్ల నడవలేని పరిస్థితీ... అన్నీ అలాగే ఉంటాయి. తొమ్మిదేళ్ళుగా ఇదే జరుగుతూ వస్తోంది.

ఆ ఏడాది బొంబే మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కోరాల్‌కి కూడా రాజుగారి కోసం జరిగే డాక్టర్ల సమావేశానికి రమ్మని ఆహ్వానం పంపారు. మూడేళ్ళ క్రితం ఆయన ఒకసారి ఈ సమావేశంలో పాల్గొన్నాడు. ఇంతక్రితంలాగే మళ్ళీ మసూరీకి వచ్చి అక్కడి ప్రకృతి అందాలని చూడాలనుకున్నాడు. కానీ, ఆయన్ని ప్రభుత్వం అమెరికాకి వెళ్తున్న డాక్టర్ల బృందంతో అక్కడికి పంపింది.

ఏడాది కిందట డాక్టర్ సంఘటియా అనే మరో మనోతత్వ వైద్యుడు సైకో సోమేటిక్స్ (మానసిక రోగాల చికిత్స) విభాగంలో, వియన్నాలో చాలాకాలం పరిశోధనలు చేసి బొంబాయి మెడికల్ కాలేజీకి వెనక్కి వచ్చాడు. డాక్టర్ కోరాల్ సలహా మేరకి రాజుగారికి మానసిక రోగాలేవైనా ఉన్నాయా అని పరీక్షించేందుకు సంఘటియాని, మొహానా పిలిపించమని సందేశం పంపించారు మెడికల్ కాలేజీ వాళ్ళు. కొత్త డాక్టర్ వస్తున్నాడని విని సంస్థానంలో కూడా హడావిడి మొదలైంది. అందరూ ఆయన కోసం ఆత్రుతగా ఎదురుచూశారు.

సంఘటియా మొహానా చేరుకున్నాడు. ఆయనకి ఒక పెద్ద హోటల్లో బస ఏర్పాటు చేశారు. మర్నాడు రాజభవనం నుంచి ఒక మనిషి గుర్రం మీద వచ్చి, ఆయనను రిక్షాలో హోటల్నుంచి బంగళాకు తీసుకొని వెళ్ళాడు. ఆయన బంగళా చేరుకునే వేళకి అక్కడ ఒక అమెరికన్ డాక్టరూ, ఒక ఇండియన్ డాక్టరూ వచ్చి ఉన్నారు.

డాక్టర్ సంఘటియా చాలా జాగ్రత్తగా రెండు గంటలసేపు రాజుగారిని పరీక్షించాడు. గత సంవత్సరం డాక్టర్లు ఆయన్ని పరీక్షించి రాసిన రిపోర్ట్‌లన్నీ చదివాడు. మూడో రోజు మధ్యాహ్నం దాకా డాక్టర్లు రాజుగారిని క్షుణ్ణంగా పరీక్షించారు. ఆయన అవయవాలన్నిటికీ ఎక్స్-రేలు తీసి చూపించారు. మూడో రోజు మధ్యాహ్నం తరవాత, వచ్చిన ముప్పై రెండు మంది డాక్టర్లతో ఒక సభ ఏర్పాటు చేశారు.

బంగళాలోని పెద్ద హాలులో గుండ్రంగా ముప్పై రెండు బల్లలూ, కుర్చీలూ వేశారు. అక్కడ పెద్ద పెద్ద స్పెషలిస్టులు ఏదో కాన్ఫరెన్సు కోసం హాజరయినట్టు ఆర్భాటంగా ఉంది. ప్రతి బల్ల మీదా డాక్టర్ పేరూ, డిగ్రీ రాసిన కాయితం ఉంది. ఖరీదైన కేసుల్లో కలాలూ, పెన్సిల్ సెట్లూ ఉన్నాయి. అన్నిటి మీదా 'మొహానా మహారాజు తరపున కానుక' అని చెక్కి ఉంది. ఆంగ్ల అక్షరాల క్రమాన్ననుసరించి వాళ్ళకి సీట్లు కేటాయించారు.

ముందుగా వాళ్ళు పరీక్షించి తెలుసుకున్న విషయాలనీ, సూచించే చికిత్సనీ అందరూ చర్చించుకుని, తమ తమ అభిప్రాయాలని రాసుకోమని అన్నాడు రాజుగారి సెక్రెటరీ. ఆ తరవాత రాజుగారు వేంచేసి వాళ్ళు చెప్పేది వింటారని అన్నాడతను.

డాక్టర్లకి అతిథి సత్కారంగా టీ, కాఫీ, పళ్ళరసాలూ, చిరుతిళ్ళూ ఏర్పాటు చేశారు. దాదాపు గంట సేపు డాక్టర్లు తింటూ, తాగుతూ చర్చించుకున్నారు. తరవాత అభిప్రాయాలు రాసి ఉంచారు. నాలుగున్నరకి చక్రాలు అమర్చిన పడక కుర్చీలో రాజుగారిని హాల్లోకి తీసుకొచ్చారు. రాజుగారి ముఖంలో నిస్పృహ, రోగం గురించి ఆందోళనా కనబడలేదు కదా, ఎవరికీ అంతుపట్టని వ్యాధి తనకి ఉన్నందుకు గర్వమూ, గంభీరమైన భావమూ ఉన్నాయి.

రాజుగారి కుడి వైపున కూర్చున్న డాక్టర్లు ఒక్కరొక్కరుగా తమ పరీక్షల ఫలితాలనీ, చికిత్సనీ సూచించ సాగారు. ఇద్దరు డాక్టర్లు ఆయన న్యూయార్క్‌కి వెళ్ళి విద్యుత్ చికిత్స చేయించుకుంటే మంచిదన్నారు. ఒక డాక్టర్ ఆయన్ని జెకోస్లోవాకియాలోని కాలోవివారీ సరస్సులో ఏడాదిపాటు స్నానం చెయ్యమని సలహా ఇచ్చాడు. సోవియట్ రష్యా ఈ మధ్యనే వెళ్ళి వచ్చిన ఒక డాక్టర్ – బ్లేక్ సీ తీరాన సోచీ అనే ప్రాంతంలో ఉండే మాతస్యస్తా అనే ఏటి నీళ్ళతో వైద్యం చేయించుకోమన్నాడు.

రాజుగారు గంభీరంగా ముఖం పెట్టి మౌనంగా డాక్టర్ల అభిప్రాయాలన్నిటినీ వింటూ కూర్చున్నాడు.

ఇరవై ఏడో స్థానంలో ఉన్న డాక్టర్ సంఘటియా వంతు వచ్చింది. ఆయన లేచి నిలబడి "రాజుగారిని పరీక్షించాను. ఆయన రోగం గురించి మొత్తం బులెటిన్లన్నీ చదివాను. నా ఉద్దేశంలో రాజుగారి రోగం శారీరిక చికిత్స వల్ల తగ్గేది కాదు..." అని ఆగాడు.

సంఘటియా ఆయన్ని పరీక్షించటానికి కొత్తగా వచ్చిన డాక్టర్, యువకుడు. అతని మాటలు విని రాజుగారు గట్టిగా ఊపిరి పీల్చాడు. ఆయన తల కాస్త పైకి లేచింది. శ్రద్ధగా అతని మాటలు వినటం మొదలెట్టాడు.

డాక్టర్ సంఘటియా తన అభిప్రాయం తెలుపుతూ, "నాకు ఇలాంటి రోగిని నయం చేసిన అనుభవం ఉంది. ఎన్నో ఏళ్ళుగా బొంబే మెడికల్ కాలేజీలో గదులు ఊడ్చే ఒక పనివాడికి – సరిగ్గా ఈయన లాగే మందులకి లొంగని మోకాళ్ళు పట్టేయటం, గుండె నొప్పి, తలనొప్పి ఉన్నాయి..."

"నోరు ముయ్యరా, –డా!"

రాజుగారు కోపంగా అరవటం విని డాక్టర్లందరూ ఉలిక్కిపడి ఆయనవైపు చూశారు. మరుక్షణం ఆశ్చర్యంతో వాళ్ళు నోళ్ళు తెరిచారు. రాజుగారు చక్రాల కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు.

ఎన్నో ఏళ్ళుగా కుర్చీకే అతుక్కుపోయిన ఆయన మోకాళ్ళు నిలబడటం వల్ల వణుకుతున్నాయి, పెదవులు అదురుతున్నాయి, కళ్ళు చింత నిప్పుల్లా మారాయి.

" ఈ నీచుణ్ని బయటికి తరమండి. నన్ను .. ఒక గదులు ఊడ్చేవాడితో పోలుస్తాడా? పొమ్మనండి నా ముందు నుంచి! మహా గొప్ప డాక్టరట, డాక్టరు!" కోపంతో బుసలుకొడుతూ అరుస్తున్నాడు రాజుగారు.

రాజుగారిని కుర్చీలో కూర్చోబెట్టి లోపలికి తీసుకెళ్ళాలని సేవకులు వచ్చారు. వాళ్ళని ఏమాత్రం పట్టించుకోకుండా, వాళ్ళ కోసం ఆగకుండా – వణుకుతున్న కాళ్ళతో నడుస్తూ ఆయన హాలు బైటికి వెళ్ళిపోయాడు.

ఆయన తనంతట తానే నడుస్తూ వెళ్ళిపోవటం చూసి మిగతా డాక్టర్లందరూ ముందు నిర్ఘాంత పోయారు. తరవాత ఎంతో గౌరవమైన తమ వైద్య వత్తికి అవమానం జరిగిందనుకుని, వాళ్ళకి కోపం వచ్చింది కానీ, అదే సమయంలో వాళ్ళకి చిన్నగా నవ్వు కూడా వచ్చింది.

అందరికన్నా ఎక్కువగా డాక్టర్ సంఘటియా పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. "ఏమైతేనేం గాని, రోగం మాత్రం నయమైంది..." అన్నాడతను.

## కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

### నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

**మెయిల్ అడ్రస్:**

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

# ఒద్దిరాజుల వైదుష్యం

వరంగల్ జిల్లాలోని ఇనుగుర్తి గ్రామ వాస్తవ్యులైన ఒద్దిరాజు సీతారామచంద్రరావు, రాఘవరంగారావు గారలు "ఒద్దిరాజు సోదరులు"గా విఖ్యాతులు. సంగీత సాహిత్యములనేగాక సమస్త శాస్త్రములను స్వయం కృషితో సాధించిన ఘనులు, బహుభాషా కోవిదులు ఇద్దరూ కలిసీ, విడివిడిగానూ అనేక నవలలు, నాటకాలు, కావ్యములు, కథలు, వ్యాసములు, సంప్రదాయ గ్రంథములు శాస్త్ర గ్రంథములు, విజ్ఞాన గ్రంథములు, సంస్కృత రచనలు, ఆంగ్ల కవిత్వమూ రచించారు. రామరాజు గారన్నట్లు చౌర్యము తప్ప చతుష్షష్టి కళలు ఈ సోదరులకలవడినవి. శతాబ్ది ప్రారంభంలో తెలంగాణాలో నెలకొని వున్న పరిస్థితుల నేపథ్యంలో ఈ సోదరుల కృషి ప్రధానమైందేకాదు, ప్రశంసనీయము కూడా. 1922 నుండి 28 వరకు వీరు నడిపిన తెనుగు పత్రిక సాంస్కృతిక, సామాజిక చైతన్యానికి ఎంతో దోహదం చేసింది.

**ఒద్దిరాజు సోదరులు**
**రచన:** బి. రామరాజు
**పేజీలు :** 54, **ధర :** 40/-
**ప్రతులకు :**
తెలుగు రాష్ట్రాల్లో ప్రజాశక్తి బుక్ హౌస్ (అన్ని బ్రాంచీలో)
నవతెలంగాణ బుక్‌హౌస్ (అన్ని బ్రాంచీలో)

తెలంగాణంలో తెలుగు భాషాసారస్వతముల వ్యాప్తికై కృషి చేసిన వారిలో ఒద్దిరాజు సోదరులు ప్రముఖులు. ఈ సోదరులు స్వయంకృషితో పరిభాషలు నేర్చి, చౌర్యం తప్ప చతుష్షష్టి కళల మెళకువలు తెలిసి, సంస్కృతాంధ్రాంగ్ల భాషల్లో దాదాపు నూరు కృతులు రచించి శతాధిక సంఖ్యాక విద్యార్థులకు అన్న దానము, విద్యాదానము చేసిన ఆ వదాన్య సోదరుల చరిత్రం చాలా దొడ్డది. అనేక విద్యలను ఏకసంధాగ్రహకులుగా కరతలామలకం చేసుకున్న ఆ సోదరుల విద్యాసముపార్జనా వృత్తాంతాలు నమ్మరాని వాస్తవాలు. వారిది కళాశాలా విశ్వవిద్యాలయాల డిగ్రీలు లేని పాండిత్యం. తెలుగు భాషా సాహిత్యాలను అధునీకీకరించటంలో వారి కృషిని పోలిస్తే ఒక్క వీరేశలింగం గారితోనే పోల్చవచ్చును. వారితో సంఘసంస్కరణ విషయంలో మీరు వెనుకబడి ఉండవచ్చునుగాని, వీరి సంస్కృత రచనలు, అష్టాధ్యాయికి చేసిన వివరణమూ వీరేశలింగం కృషిలో లేని విశిష్టాంశం. వీరి సంఘ సంస్కరణాభిప్రాయాలు వీరి నాటక రచనల్లో స్పష్టంగానే ఉన్నవి.

ఒద్దిరాజు సోదరుల సాహిత్య కృషిని అంచనా వేసేప్పుడు ప్రధానాంశం. ఏకాకులుగా ఏ అవకాశాలూ లేనిచోట వ్యతిరేక వాతావరణంలో మహావృక్షంగా రూపొందటం, స్వయం కృషితో వేసుకున్న నిచ్చెనలే ఉన్నత శిఖరాల అధిరోహణకు హేతువులయ్యాయి. ఒద్దిరాజు సోదరుల సాహిత్యకృషిని విడదీసి ఎవరి రచనలేవో మనం వివరించడానికి వీలులేదని కాదు కాని, ఆ సాహిత్యమంతా ఒకానొక ఏకాత్మభావంతో ఆత్యంతిక సాన్నిహిత్యంతో కొనసాగింది.

**-ప్రముఖులు**

---

**ప్రసిద్ధ బాలల నాటికలు**
**సంపాదకులు:** వల్లూరు శివప్రసాద్, గంగోత్రి సాయి,
**పేజీలు:** 400, ధర: 280/-
**ప్రతులకు:**
తెలుగు రాష్ట్రాల్లోని నవచేతన, నవతెలంగాణ, విశాలాంధ్ర, ప్రజాశక్తి పుస్తక విక్రయ కేంద్రాలు

# చిరు మనసుల నాటికలు

బాల్యమే బంగారు భవితకు దారిచూపే తొలిమెట్టు. ఈ తొలిమెట్టు దగ్గరే తప్పటడుగులు పడితే బతుకంతా చిందర వందరే. నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితి ఇదే. బాలల వికాసానికీ, వినోదానికీ పెద్దలు చేస్తున్న కృషి స్వల్పమే. అందువల్ల పిల్లలకు ఆరోగ్యవంతమైన ఆలోచనలు వచ్చే పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యత సమాజంలో అందరిపైనా ఉంది. అందులో భాగంగానే ప్రఖ్యాత నాటక, కథారచయితలు వల్లూరు శివప్రసాద్, గంగోత్రి సాయిలు ఎంతో శ్రమకోర్చి రూపొందించిన సంకలనమే 'ప్రసిద్ధ బాలల నాటికలు(1912-2000)'. అంతా డిజిటల్ మాధ్యమాల వరవడిలో కొట్టుకుపోతున్న తరుణంలో ముప్పై మంది పిల్లల నాటికలతో ఒక బృహత్ సంకలనాన్ని ప్రచురించిన నవచేతన ప్రచురణ సంస్థ ప్రయత్నం ఎంతో అభినందనీయం. నిజానికి బాల సాహితీ సృజన చాలా కష్టమైన విషయం. బాలల ఆలోచనా పరిధికి పెద్దలు దిగివచ్చి తమ రచనలు చేయాలి. తమ పాండిత్య పరిజ్ఞానాలను బాలల మనో స్థితికి తగిన విధంగా కుదించుకోవాలి. రచనల్లో ఉండే భాష, శైలి కూడా వారికి తగినట్లుగానే ఉండాలి. అందులోనూ నాటికల్లో అయితే బాలల వ్యవహారంలో ఉండే మాటలనే రాయాలి. పెద్దల భావాలను, అభిప్రాయాలను పిల్లల నోట పలికించకూడదు. ఇలా ఎన్నో పరిధులుంటాయి. అటువంటి బాలల నాటికలే ఈ సంకలనంలో చోటు చేసుకున్నాయి. ఈ నాటికలు రాసిన వాళ్లంతా చిన్నా చితకా రచయితలు మాత్రం కారు. సాహితీ ప్రపంచంలో తమదంటూ ప్రత్యేక ముద్రలు వేసిన లబ్ధ ప్రతిష్టులైన వారే. తెన్నేటి సూరి, డాక్టర్ కరుణశ్రీ, శృంగారకవి సర్వారాయుడు, శిష్ట్లా ఉమామహేశ్వర రావు, న్యాపతి రాఘవరావు, డాక్టర్ సి. నారాయణరెడ్డి, వట్టికోట అళ్వారుస్వామి, నార్ల చిరంజీవి, దాశరథి, లవణం, న్యాపతి కామేశ్వరి, మధురాంతకం రాజారాం, కలువకొలను సదానంద, నండూరు సుబ్బారావు తదితరులు రాసిన నాటికలు ఇవి. ఈ నాటికలన్నింటిలోనూ కొన్ని సార్వజనీన లక్షణాలున్నాయి. పిల్లల మనసులకు ఆనందం, ఆహ్లాదం కలిగించటంతో పాటు వారిలోని సృజనాత్మకశక్తికి పదునుపెట్టి, వారి ఊహలకు రెక్కలు తొడిగి, మానసిక వికాసానికి మార్గదర్శకంగా నిలవడమే ఆ లక్షణాలసారం. దాదాపు వందేళ్ల కాలంలో జరిగిన సామాజిక పరిణామాలతో పాటు పిల్లల విషయంలో కాలానుగుణంగా మారుతూ వచ్చిన పెద్దల ఆశలు; ఆకాంక్షలు, ఆలోచనా ధోరణులను ప్రతిబింబించేలా ఈ సంకలనాన్ని తీర్చిదిద్దారు. దీనిని ప్రతీ పాఠశాలకూ అందించి అక్కడ పిల్లలతో ఈ నాటికలను వేయించగలిగితే వారికి వినోదంతోపాటు వికాసాన్ని కూడా అందించినట్లే. ఆ దిశగా ప్రభుత్వాలు, విద్యారంగ పెద్దలు కదలాల్సిన అవసరం ఉంది.

**-బెందాళం క్రిష్ణారావు**

# స్కిర్కోవా ప్రపంచం

వివరం



**భారత్‌కు ఆస్కార్ నామినేషన్ గౌరవాన్ని తెచ్చింది ఓ యానిమేటెడ్ లఘు చిత్రం. దానికి అంతర్జాతీయ నిపుణులు, భారీ బృందం, కోట్లాది బడ్జెట్ ఏమీ లేవు. అంతా ఒక్కడే. అది కూడా తీరిక వేళల్లో.. నిద్రను చంపుకుని నాలుగేళ్లు ఒకే సిస్టమ్‌ను ఉపయోగించి తీశాడు. అందుకే ముచ్చటగా 36 చలన చిత్రోత్సావాల్లో అవార్డులు అందుకుంది. అందుకే యానిమేషన్ సర్కిళ్లలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యాడు. 'స్కిర్కోవా' ఆ లఘు చిత్రం. ఇషాన్ శుక్లా ఆ ఫిల్మ్‌మేకర్.**

స్కిర్కోవా అనే ఓ ఊహా ప్రపంచం. అంతా పర్‌ఫెక్ట్ అనుకున్న ఆ ప్రపంచంలో దారుణం దయనీయం జీవనం. ఆ నగరానికి మేయర్‌ది ఓ సందిగ్ధత. రాజకీయాలు, వ్యభిచార కూపాలు కావాలా..? లేదా ఓ అంతు చిక్కని మగువ ప్రేమ కావాలా...? ఈ కథా వస్తువు చుట్టూతా అల్లుకునే కథే 'స్కిర్కోవా' అనే యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్. యానిమేషన్ ఓ హై ఎండ్ వీడియో గేమ్‌ను తలపిస్తుంది. ఆస్కార్‌కు నామినేట్ అయిన ఈ షార్ట్‌ఫిల్మ్‌లో ప్రత్యేకత పాత్రలన్నీ కూడా కాగితం సంచి ముఖాలతో ఉంటాయి. అంటే కాస్మోపాలిటన్ కల్చర్‌కు సింబాలిక్ ఆ కాగితం సంచులు. ఫాస్ట్‌ఫుడ్ నుంచి ఫాస్ట్ ట్రాక్‌లోకి నడిచే మహా నగరపు మహా వ్యాధులు, నవ నాగరికుల మానసిక వెతలు స్పష్టం చేస్తుంది 14 నిమిషాల నిడివి కలిగిన ఈ లఘు చిత్రం. ఇంకా యూట్యూబ్‌లోనో, విమియోలోనో మరో వేదిక ద్వారా విడుదల కానీ ఈ చిత్రానికి ఇప్పటికే ఎన్నో అంతర్జాతీయ అవార్డులు వచ్చేశాయి. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ది బెస్ట్ అనిపించుకుంది. సిడ్నీ ప్రపంచ చిత్రోత్సవంలో బెస్ట్ యానిమేటెడ్ ఫిల్మ్, సిగ్రాఫ్ ఏసియా 2016 వేడుకల్లో 'ది బెస్ట్ ఆఫ్ షో'గా నిలిచింది. మొత్తం



సిగ్రాఫ్ ఏసియా అవార్డును అందుకుంటున్న ఇషాన్ శుక్లా

30 చలన చిత్రోత్సవాల్లో 13 వాటిల్లో ఉత్తమంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు ఆస్కార్‌కు నామినేట్ అయిన తొలి భారతీయ యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్‌గా ఖ్యాతి పొందింది. ఇంతటి ఘనతకెక్కిన ఈ లఘు చిత్రాన్ని ఇషాన్ శుక్లా ఒక్కడే రూపొందించాడంటే ఆశ్చర్యం వేయక మానదు. కథ, కథనం, దర్శకత్వం, నిర్మాణం, యానిమేషన్ ఇలా అన్ని విషయాల్ని తానొక్కడే చూసుకున్నాడు. అది కూడా ఒకే ఒక సిస్టమ్‌ను ఉపయోగించి. అందుకే నాలుగేళ్లు దొర్లిపోయాయి. కానీ అంత విలువైన కాలానికి తగ్గ బహుమతిని అందించిందీ ప్రాజెక్ట్.

ఇషాన్ ఓ కాలేజ్ డ్రాపవుట్. అది కూడా బిట్స్ పిలానీలో చదువుకునే అవకాశాన్ని వదులుకున్నాడు యానిమేషన్ మీద ప్రేమతో.. తపనతో. తొలుత మామూలుగానే చదువు కెరీర్ అంటూ బుద్ధిగానే ఉన్నాడు. కానీ ఓ రోజు అనుకోకుండా ఓ డ్రామా క్లబ్ సరదాగా చేరేసరికి సృజన రంగంలో తప్పిపోయాడు. అదే జీవితమైపోయింది. అలా యానిమేషనూ పరిచయమవడంతో ఇక పూర్తిగా ఆ రంగానికే అంకితమవ్వాలని నిశ్చయించేసుకున్నాడు. తన సోదరుడి సాయంతో 2008లో సింగపూర్‌లోని '3డి సెన్స్ మీడియా స్కూల్‌లో చేరాడు. అక్కడ డిప్లొమా పూర్తి చేశాక ఓ యానిమేషన్ కంపెనీలో కెరీర్ ప్రారంభించాడు. స్టోరీ బోర్డింగ్ నుంచి ఎడిటింగ్ వరకు అన్ని విభాగాల్లో పట్టు సాధించాడు. అప్పుడే తాను సొంతంగా ఓ ప్రాజెక్ట్ చేయాలని అది యానిమేషన్ లఘు చిత్రంగా ఉండాలని ఆలోచన వచ్చింది. అంతే చిన్నా చితకా ఫ్రీలాన్స్ ప్రాజెక్టులు చేస్తూనే ఇంటి వద్ద స్కిర్కోవాకు స్కెచెస్ వేసుకున్నాడు. సిరియా కల్లోలం కూడా అతడి ప్రాజెక్ట్ ప్రభావితం చేసింది. జాతి వివక్ష లేకుండా కాగితం సంచులను ముఖాలకు తగిలించుకునే పౌరులున్నా కూడా వలసల బతుకు పోరాటం కూడా కనిపించడానికి కారణమిదే. కథ సిద్ధమైంది కానీ సమయమే కష్టమైంది. వివాహం జరగడం, తండ్రికి ఆరోగ్యం బాలేక భారత్ తిరిగి వచ్చేయడంతో ప్రాజెక్టుకు బ్రేక్ పడింది. సంపాదనపై మళ్లీ దృష్టి పెట్టాల్సిన పరిస్థితులు తలెత్తడంతో వారానికి ఆరు రోజులు పనిచేయాల్సిన ఉద్యోగంలో చేరాడు. పగలంతా ఆఫీస్‌లోనే సరిపోయేది. తన కలల ప్రాజెక్ట్ కోసం కొంతైనా సమయం కేటాయించాలని అనుకునేవాడు. కలల్లోకి కూడా స్కిర్కోవా ప్రపంచం ఆక్రమించడంతో తెల్లవారక ముందు 2 గంటలకే ప్రాజెక్ట్ నడిపించేవాడు. అలా తన ఉద్యోగ సమయం వరకు సిస్టమ్ ముందే గడిపేసేవాడు. వారాంతాలు, చిన్న చిన్న బ్రేకులు ఇలా ప్రతి విరామాన్ని లఘు చిత్రాన్ని పూర్తి చేయ డానికే వెచ్చించాడు. అందుకే ఓ గ్రాఫిక్ నవలగా అను కున్న స్కిర్కోవా లఘుచిత్రంగా మంచి ఆదరణ పొందింది. దీన్ని పూర్తి స్థాయి చిత్రంగా మార్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు ఇషాన్ శుక్లా.

# మిల్క్ కోకో చాక్లెట్



**కావాల్సిన పదార్థాలు**

పాలపొడి–200గ్రాములు లేదా ఒకటిన్నర కప్పు(డైరీ వైట్‌నర్‌ను తీసుకోవాలి)

కోకోపౌడర్–15గ్రాములు(3టేబుల్ స్పూన్‌లు)

పంచదార–200గ్రాముల(1కప్పు)

నీళ్లు–125గ్రాములు(అర కప్పు)

ఉప్పుకలపని వెన్న–100గ్రాములు

**తయారీ విధానం**

ముందుగా పాలపొడిని, కోకోపౌడర్‌ను వేర్వేరుగా జల్లించి పెట్టుకోవాలి. ఇంకోసారి రెండూ కలిపి ఒకే బౌల్‌లో జల్లించుకుంటే పొడులు బాగా కలుస్తాయి. తర్వాత దీర్ఘచతురస్రాకారంలోని ప్లేట్ తీసుకొని దాని మీద నెయ్యి పూసి పెట్టుకోవాలి. తర్వాత స్టౌపై ఒక మందపాటి పాన్‌ను పెట్టి అందులో పంచదార వేసి కొంచెం నీళ్లు పోయాలి. పంచదార లేత తీగ పాకం వచ్చిన తర్వాత సిమ్‌లో పెట్టి దానిలో వెన్నను వేసి కరిగే దాకా తిప్పుతూ ఉండాలి. అందులో పాలపొడి, కోకోపొడి మిశ్రమాన్ని పోసి బాగా కలపాలి. 2 నిముషాలు సిమ్‌లో ఉంచి ఉడికిన తర్వాత మిశ్రమాన్ని నెయ్యి పూసిన ప్లేట్‌లో పోయాలి. బాగా చల్లారిన తర్వాత మనకు ఇష్టమైన ఆకారంలో ముక్కలను కట్ చేసుకోవాలి. వాటిని జాగ్రత్తగా ఒక ప్లేట్‌లోకి తిరగబోసుకుంటే మృదువుగా, రుచికరంగా ఉండే మిల్క్‌కోకో చాక్లెట్ రెడీ.



# డార్క్ చాక్‌లెట్

**కావాల్సిన పదార్థాలు**

డార్క్ చాక్లెట్–500గ్రాములు

డ్రైఫ్రూట్స్–తగినన్ని

నెయ్యి లేదా వెన్న–100గ్రాములు

ప్లాస్టిక్ చాక్‌లెట్ అచ్చులు

**తయారీ విధానం**

ముందుగా పాన్‌లో నీళ్ళు పోసి స్టౌపై పెట్టాలి. గిన్నెలో డార్క్ చాక్లెట్ వేసి పాన్‌లో పెట్టాలి. కింద వేడికే చాక్లెట్ కరుగుతుంది. చాక్లెట్ కరిగే దాకా తిప్పుతూ ఉండాలి. చాక్లెట్ కరగటానికి ఓవెన్‌లోనైతే 1 నిముషం ఉంచితే సరిపోతుంది. తర్వాత దానిని దింపి స్పూన్‌తో బాగా కలపాలి. షుగర్ తక్కువైతే వేసుకోవచ్చు. ఆ మిశ్రమంలో డ్రైఫ్రూట్స్ పోసి కలపాలి. అందులోనే నెయ్యి లేదా వెన్న వేస్తే క్రీం బాగా మృదువుగా అవుతుంది. చల్లారిన తర్వాత ఆ మిశ్రమాన్ని ప్లాస్టిక్ అచ్చుల్లో పోసి 3 నిముషాలు డీప్ ఫ్రిజ్‌లో పెట్టి తీస్తే డార్క్ చాక్‌లెట్ రెడీ.

రుచి

# ఫ్రూట్ - నట్ చాక్‌లెట్ సెమీ

**కావాల్సిన పదార్థాలు**

స్వీట్ చాకొలేట్ –325గ్రాములు(తరిగినవి)

బాదంముక్కలు–2స్పూనులు

అక్రూట్(వాల్‌నట్) ముక్కలు–2 టేబుల్ స్పూన్లు

జీడిపప్పుముక్కలు–2 టేబుల్ స్పూన్లు

ఎండుద్రాక్ష ముక్కలు–2 టేబుల్ స్పూన్లు

ఎండిన అత్తిపండు ముక్కలు–1 టేబుల్ స్పూను

ఎండిన కాన్‌బెర్రీ ముక్కలు–1 టేబుల్ స్పూను

**తయారీ విధానం**

ముందుగా డ్రై ఫ్రూట్ ముక్కలన్నీ ఒక బౌల్‌లో పోసి కలుపుకోవాలి. తర్వాత ఒక గిన్నెలో సగం వరకు నీళ్లు పోసి స్టౌపై పెట్టాలి. అవి మసిలేటప్పుడు ఇంకొంచెం పెద్ద గిన్నె తీసుకుని తరిగిన చాక్లెట్ ముక్కలను వేసి స్టౌపై ఉన్న గిన్నెమీద ఈ గిన్నెను పెట్టాలి. కింద గిన్నె నుంచి వచ్చే ఆవిరి వేడికే తరిగిన చాక్లెట్ కరుగుతుంది. కరిగేటప్పుడు బాగా కలియతిప్పుతూ ఉండాలి. అది క్రీం లా అయ్యాక దానిలో తరిగిన డ్రై ఫ్రూట్ ముక్కలను పోసి కలపాలి. ఈ మిశ్రమాన్ని దించి కొంచెం చల్లారాక చాక్లెట్ అచ్చులలో పోయాలి. 2 డిజైనులున్న అచ్చులైతే బాగుంటాయి. తర్వాత ఈ అచ్చులను డీప్ ఫ్రిజ్‌లో 10 నిముషాలు ఉంచి తీస్తే గట్టిపడతాయి. వాటిని ఒక ప్లేటులోకి నెమ్మదిగా తీయాలి. రెండు డిజైన్ల చాక్లెట్స్ ఎంతో అందంగా ఉంటాయి. తర్వాత ఒక డెకరేషన్ మెరుగు కాగితాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి అందులో చాక్లెట్ ముక్కను పెట్టి ఇంకో బంగారు రంగు కాగితంతో ముడి వేస్తే అందమైన చాక్లెట్స్ రెడీ.

## ఆకులతో బొమ్మ

మనింటి
ముందు రాలి పడుతుండే
పచ్చి ఆకులు,
ఎండుటాకులతో పక్షి బొమ్మ
ఏలా చేయచ్చో ఇక్కడ ఇచ్చాం!
దాన్ని గమనించి మీరూ
తయారు చేయండే!



## దారి కనుక్కోండి

చింటు చేతిలో నుండి ఒక చెర్రీ జారి పక్కనే వున్న జార్‌లో పడిపోయింది. దాన్ని బయటకు తీసుకొచ్చే దారిని మీరే కనిపెట్టండి.




## నీడ కనిపెట్టండి

ఇక్కడ కొన్ని జంతువులు ఎదురుగా వాటి నీడలనుంచాం. వాటిలో జంతువుల అసలైన నీడని కనిపెట్టి సున్నా చుట్టేయండి.



## లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్
నేనొక టీవీ స్టార్‌ని!
ఇది నా చిన్ననాటి
ఫోటో ఇంతకీ
నేనెవరో చెప్పండి?

జ: మను



## లెక్కించండి

ఇక్కడున్న చతురస్రంలో ఒక్కో వరుసలో కూడికలని వుంచాం. అయితే వాటిలో కొన్ని అంకెలు మిస్సయ్యాయి. ప్రతి వరుస చివర ఉన్న అంకెల ఆధారంగా మిస్సయిన అంకెల్ని కనిపెట్టి అక్కడ రాసేయండి!

| | | | |
|---|---|---|---|
| | 1 | | 9 |
| | | 8 | 18 |
| 9 | | | 18 |
| 18 | 9 | 18 | |

| | | | |
|---|---|---|---|
| 2 | 1 | 6 | 9 |
| 7 | 3 | 8 | 18 |
| 9 | 5 | 4 | 18 |
| 18 | 9 | 18 | |

## చుక్కలు కలపండి



## తేడాలు గుర్తించండి

ఈ రెండు బొమ్మల్లో 8 తేడాలు ఉన్నాయి. వాటిని గుర్తించండి.



# ఏనుగమ్మ...ఏనుగు



**పి**ల్లలూ! చాటల్లాంటి చెవులు, పెద్ద శరీరం, పొడవైన తొండంతో వుండే ఏనుగంటే భలే ఇష్టం కదా... మరి మీరెప్పుడైనా ఏనుగెక్కారా? ఏనుగు బొమ్మలతో ఆటలాడుకున్నారా. మీ దగ్గర ఏనుగు బొమ్మలేకపోతే బెంగెట్టుకోకండి. ఎందుకంటే మనింటి దగ్గర దొరికే వస్తువులతో ఏనుగు బొమ్మ ఎలా తయారు చేసుకోవచ్చో మేం నేర్పిస్తాం. జాగ్రత్తగా ప్రయత్నించండి.

### కావాల్సిన వస్తువులు

కన్‌స్ట్రక్షన్ పేపర్(లేత ఆకుపచ్చ రంగులో)-6, తెలుపు రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్-1, గమ్, గూగుల్ కళ్లు(చిన్నవి), కత్తెర.

### తయారుచేసే విధానం

ముందుగా కన్‌స్ట్రక్షన్ పేపర్‌ని కత్తెరతో ఐదు దీర్ఘచతురస్ర భాగాలుగా కత్తిరించాలి. వాటిని బొమ్మలో చూపిన విధంగా విడివిడిగా చుట్టి చివర్ల గమ్‌తో అతికించి పక్కన పెట్టుకోవాలి. పూర్తిగా ఆరిన తర్వాత నాలిగింటిని ఒక దగ్గరకి చేర్చి గమ్‌తో అతికించాలి. ఇప్పుడు వాటిపై మరో కన్‌స్ట్రక్షన్ పేపర్‌ని వుంచి గమ్‌తో జాగ్రత్తగా అతికిస్తే ఏనుగు పాదాల భాగం పూర్తవుతుంది. ఇప్పుడు దానిపై మీరు ముందుగా దీర్ఘచతురస్రాకారంలో చుట్టి పెట్టుకున్న రోల్‌ని వుంచి జాగ్రత్తగా అతికించాలి. తర్వాత గూగుల్ ఐస్‌ని తీసుకుని బొమ్మలో చూపిన విధంగా కంటి భాగంలో అతికించాలి. చివరిగా మరో కన్‌స్ట్రక్షన్ పేపర్ తీసుకుని దానిపై పెన్‌తో ఏనుగు చెవులు, తొండాన్ని గీసి కత్తెరతో కట్‌చేయాలి. తెలుపు రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్ తీసుకుని దానిపై పెన్‌తో పది చిన్న చిన్న యూ ఆకారాలని గీసి కత్తెరతో జాగ్రత్తగా కత్తిరించుకోవాలి. చెవి భాగాలు రెండూ సమానంగా ఉండేలా సరిచూసుకుని బొమ్మలో చూపిన విధంగా వాటిని అతికించుకోవాలి. ఇప్పుడు ముఖ భాగంలో ఏనుగు తొండాన్ని అతికించాలి. చివరిగా యూ ఆకారంలో కట్‌చేసి పెట్టుకున్న తెలుపురంగు పేపర్ ముక్కల్ని కాళ్ల చివరి భాగంలో మూడేసి చొప్పున అంటిస్తే మీకు ఇష్టమైన ఏనుగు బొమ్మ పూర్తయినట్టే.

## ఆధారాలు

**అడ్డం**

1. అగ్ని (2)
3. బొమ్మలు వేయడం (5)
6. నయనం (2)
7. రోజు (3)
8. జనపదం (2)
11. బంధుత్వం (4)
12. సరిగమల్లో చివరి నాలుగు(4)
15. ఒక రకం ధ్యానం (2)
16. సంస్కృత భాష (3)
17. గుర్తు (2)
20. పరాచకమాడ (5)
21. పూల తోట (3)

# పదవికాసం - 47

కూర్పు: రావెళ్ల

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✿ | 3 | | 4 | | 5 |
| | ✿ | | ✿ | | ✿ | | ✿ | |
| 6 | | ✿ | 7 | | | ✿ | 8 | |
| | ✿ | 9 | ✿ | | ✿ | 10 | ✿ | ✿ |
| 11 | | | | ✿ | 12 | | | |
| ✿ | ✿ | | ✿ | 14 | ✿ | | ✿ | |
| 15 | | ✿ | 16 | | | ✿ | 17 | |
| | ✿ | 18 | ✿ | | ✿ | 19 | ✿ | |
| 20 | | | | ✿ | 21 | | | |

**నిలువు**

1. ఒకరు చేసినట్లు చేయడం(5)
2. నిలువు గీత (2)
3. మందహాసం (4)
4. ఒక జంతువు (2)
5. విష్ణువు (3)
9. చారలాంటిదే (2)
10. అందరు కాదు (3)
13. సముద్రం మీద ప్రయాణం చేయడం (4)
14. నాస్తికత్వాన్ని వ్యాపింపజేసినవాడు (4)
15. పంక్తి (3)
18. బంగారం కరిగించే పాత్ర (2)
19. ఇవ్వడం (2)

# సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | | 3 | | 6 | 8 | | 9 | |
| 9 | 6 | | 7 | | 2 | | 8 | |
| 8 | | | | | | | | |
| | 4 | 9 | | 1 | | | 5 | |
| | | | | | | 8 | | |
| 3 | | | | 9 | 4 | | | 1 |
| | | | | | | 5 | | 3 |
| 1 | | | 6 | | 5 | | | |
| 7 | | 8 | 3 | 2 | 9 | | | |

## గతవారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | 8 | 4 | 7 | 2 | 5 | 9 | 3 | 1 |
| 7 | 3 | 5 | 1 | 6 | 9 | 8 | 4 | 2 |
| 9 | 1 | 2 | 3 | 8 | 4 | 5 | 6 | 7 |
| 2 | 5 | 6 | 4 | 9 | 7 | 3 | 1 | 8 |
| 8 | 9 | 1 | 2 | 3 | 6 | 4 | 7 | 5 |
| 3 | 4 | 7 | 5 | 1 | 8 | 2 | 9 | 6 |
| 1 | 2 | 8 | 6 | 4 | 3 | 7 | 5 | 9 |
| 4 | 7 | 9 | 8 | 5 | 1 | 6 | 2 | 3 |
| 5 | 6 | 3 | 9 | 7 | 2 | 1 | 8 | 4 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 పా | వు | 2 కో | ళ్ళు | ✿ | 3 పు | 4 ర | స్కా | 5 రం |
| ల | ✿ | తి | ✿ | 6 మా | ✿ | చ్చ | ✿ | జ |
| 7 కు | ట్ర | ✿ | 8 బ | ది | లీ | ✿ | 9 రే | కు |
| డు | ✿ | 10 స | ✿ | రి | ✿ | 11 ప | ✿ | డు |
| ✿ | 12 య | మ | కం | ✿ | 13 త | తం | గం | ✿ |
| 14 భా | ✿ | స్య | ✿ | 15 స | ✿ | గి | ✿ | 16 అం |
| 17 ర | కం | ✿ | 18 స | మ్మ | క్క | ✿ | 19 ఈ | త |
| మి | ✿ | 20 వే | ✿ | తి | ✿ | 21 భా | ✿ | ర్యా |
| 22 తి | రు | గు | డు | ✿ | 23 వ్యో | మ | గా | మి |

# పూబాలల కళ

విరబూసుకున్న జుత్తులో విరబూసిన కుసుమం.. వాహ్ ఎంత అందం. తలలో పూల అమరికే ఓ కళలా అనిపిస్తుంది. ఇక ఆ పూల అలంకరణ కొప్పును దాటి గుచ్ఛంలోకి... కుండీలోకి... ఇంటి గోడపైకి... గుమ్మానికి చుట్టేసుకుని... అదే వేదికలా మారి ఇలా కుసుమాల అల్లికలు అంతటా పరుచుకుపోతే ఇంకెంత గొప్ప కళ అవుతుంది. మనకు తెలిసిన కళల లిస్ట్‌ను ఇంకొంచెం గుభాళిస్తుంది ఫ్లోరీ ఆర్ట్. అది ప్రేమ కానుక కానివ్వండి... పెళ్లి మంటపం కానివ్వండి పూబాలల కళ సంతరించుకోవాల్సిందే. నగరాల్లో ఫ్లోరిస్ట్‌లు, పల్లెల్లో పూలమ్మిల్ని వెతుక్కోవాల్సిందే. ఒక్కో దేశంలో ఒక్కో శైలిలో పరిమళిస్తోన్న ఈ కళ జపాన్ ఇకెబానా, బ్రిటన్ ఇంగ్లిష్ గార్డెన్, కొరియన్ ఆర్ట్, ఓరియెంటల్ అరేంజ్‌మెంట్‌లతో పాటు రెనెసెన్స్, బరోక్, డచ్-ఫ్లెమిష్, ఫ్రెంచ్, గ్రెగోరియన్, విక్టోరియన్, ఇటాలియన్ రినెసెన్స్‌ల రూపంలో పరిణామం చెంది ఎంతో వైవిధ్యంగా వికసిస్తోంది. క్రీపూ. 2500లోనే ఈజిప్షియన్లు ఫ్లవర్ వేజ్‌ల్లో పూలను అమర్చేశారు. రోమన్లు గులాబీల జల్లుల్లో మునిగేందుకు 'హౌర్ ఆఫ్ రోజ్'ను వేల ఏళ్ల క్రితమే మొగ్గ తొడిగించారు. మీ అరచేతుల్ని హత్తుకునే పుష్ప గుచ్ఛాల(బొకేలు)కు శృంగాకారాన్నిచ్చింది బైజాంటైన్ వాసులే (క్రీ.శ. 500-1453). ఇక మన దేశం గురించి తెలియనిదేముంది... నలుగురు పూబాలలు కలిస్తే పూల జడలో కుసుమ జలపాతాన్ని జాలువార్చరూ..! ఈ కళకే కాస్త మెరుగులు అద్దితే ఫ్లోరిస్ట్ వృత్తిలో స్థిరపడొచ్చు. హోటళ్లను, వివాహ వేదికలను, ఇళ్లను అలంకరిస్తూ అవకాశమున్న చోటల్లా కళాహృదయాన్ని సంతృప్తి పరచొచ్చు... నాలుగు పూలు వెనకేసుకోవచ్చు. రకరకాల పూలు.. వివిధ వర్ణాలు.. అనేక అర్థాలు.. అతీత భావాలు.. వైవిధ్య అలంకరణలు... అన్నీ తెలిస్తే పర్‌ఫెక్ట్ ఫ్లోరిస్ట్‌గా మీ పేరు పూరేకులపై రాసేయొచ్చు.

# కొత్త కొత్తగా..!

నూతన సంవత్సర శుభాకాంక్షల్ని ఎంత వినూత్నంగా చెబితే అంత సంతోషంగా ఉంటుంది చాలామందికి. కళాకారులకైతే ఇదెప్పుడు కొత్త కొత్తగానే ఉంటుంది. కావాలంటే చూడండి ఎంత కొంగొత్తగా శుభాకాంక్షలు చెబుతున్నారో...!

బ్రూక్ షేడెన్

కేట్ పార్కర్

జెఫ్ నిషినాకా



స్టీఫెన్ విల్కెస్



సారా యాన్

జోయెల్ రాబిన్సన్

పిక్సార్

## Check List

| | | | |
|---|---|---|---|
| Book Number | KNSR02B151 | Date | 03/09/22 |
| Front Cover | yes | Back Cover | yes |
| Blank Pages | NO | | |
| Missing Pages | NO | | |
| Prepared By | Mounika | Cutting By | Mouni |
| Scanned By | pradhya. | Pages | 29 |